నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శుక్రవారం | 12 ఏప్రిల్ 2024 | పేజీలు 11

# వీరశైవ లింగాయత్ ఆత్మీయ సమ్మేళనంలో అమిలినేని



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం పట్టణం కరణం కళ్యాణ మండపంలో లింగాయత్ మత గురువు శ్రీశ్రీ కారధ వీర బసవ మహా స్వామి ఆధ్వర్యంలో లింగాయతలు సమావేశమయ్యారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కళ్యాణదుర్గం తెలుగుదేశం కూటమి అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు మరియు బీజేపీ నేత రామచంద్రా రెడ్డి హజరయ్యారు. లింగాయతుల ఆర్థిక అభ్యున్నతికీ తోడ్పడుతామని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే లింగాయత్ డిమాండ్ల పరిష్కారానికి అన్ని విధాలుగా కృషి చేస్తామని మనకు సమయం తక్కువగా ఉందని ప్రచారంలో వేగం పెంచాల్సిన అవసరం ఉందన్నారు. నియోజకవర్గంలో విద్యార్థిని విద్యార్థులకు నర్సింగ్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు జిల్లాలో అత్యంత వెనుకబడిన కళ్యాణదుర్గం నియోజకవర్గం ప్రాంతాన్ని సాగునీరు త్రాగునీరు రైతులు పండించిన పంట టమోటా మిర్చి తదితర పంటలను నియోజకవర్గంలోని 114 చెరువులకు సాగు నీరు త్రాగునీరు యువతి యువకులకు అధికా రం చేపట్టిన ఏడాది లోపు పరిశ్రమలు తెచ్చి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అన్నారు చంద్రబాబు సారథ్యంలో నడవడమే కాకుండా అర్హులైన ప్రతి ఒక్క రికి శాశ్వత సంక్షేమ పథకాలు అందుతాయి అన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి

మిగతా 3లో



## వడ్డెర్ల ఆత్మీయ సమావేశంలో
# వైసిపి అభ్యర్థి మెట్టు గోవింద్ రెడ్డి

**మెట్టు గోవింద్ రెడ్డి నివాసం నుండి భారీగా బైక్ ర్యాలీ నిర్వహించిన వడ్డెర కులస్తులు**

**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** రాయదుర్గం నియోజకవర్గం నుండి వడ్డెర్ల కులస్తులు రాయదుర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థికు మద్దతు తెలుపడానికి రాయదుర్గం పట్టణంలోని మెట్టు గోవింద్ రెడ్డి నివాసానికి భారీగా వడ్డెర్ల కులస్తులు చేరుకున్నారు. అనంతరం మెట్టు గోవింద్ రెడ్డి నివాసం నుండి భారీగా బైక్ ర్యాలీ నిర్వహించిన వడ్డెర్ల కులస్తుల ర్యాలీలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి పాల్గొని, బైక్ ర్యాలీ సీతారామ కళ్యాణ మండపం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డెర్ల కులస్తులు ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా రాయదుర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి, శివరాం రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ పోరాళ్ల శిల్ప, మాజీ మున్సిపల్ చైర్మన్ గౌను ఉపేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న మెట్టు గోవిందరెడ్డి ప్రసంగిస్తూ రాష్ట్రంలో రెండవసారి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని చేయడానికి, రాయదుర్గం పట్టణంలో వైసిపి అభ్యర్థి అయినా నన్ను గెలిపించడానికి వడ్డెర్ల కులస్తు మద్దతు పలకడంతో వడ్డెర్ల కులస్తులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రంలో ప్రజలకు మరెన్నో సంక్షేమ పథకాలు అందించడానికి కంకణం కట్టిన వైసీపీ ప్రభుత్వాన్ని బలపరచడానికి వడ్డెర్ల కులస్తులు, వీరితోపాటు కులాలకు మతాలకు పార్టీలకు అతీతంగా రెండోసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని చేసుకోవడానికి ప్రజలు కంకణం కట్టారన్నారు. రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే వైఎస్ ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాయదుర్గంలో పార్టీలకు అతీతంగా, కులాలకు మతాలకు అతీతంగా నాకు మద్దతుగా నిలిచారని ఆయన అన్నారు. రాయదుర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన నన్ను గెలిపించి దుర్గం అభివృద్ధిని చేసుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను రాష్ట్ర ప్రజలు ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉండే నన్ను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## బీసీలను మోసం చేసిన పార్టీ
# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ

**బీసీల పేరుతో మభ్యపెట్టి లబ్ధి పొందుతున్నారు**

- **బీసీలకు సముచిత స్థానం టిడిపి తోనే సాధ్యం**
- **బీసీల ద్రోహి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ**
- **ఐదేళ్లు పార్టీ కోసం కష్టపడ్డ వారిని మర్చిపోము,,**
- **వైసీపీ పని అయిపోయింది...**
- **మనం అధికారంలోకి వస్తున్నాం**
- **ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి పరిటాల సునీత వ్యాఖ్యలు**
- **ముక్తాపురంలో జరిగిన జయహో బీసీ సదస్సులో నిప్పులు చెరిగిన సునీత**
- **వైసీపీ నుంచి టీడీపీలోకి కొనసాగుతున్న వలసలు**

*ఏపీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీల ద్రోహి పార్టీగా మిగిలిపోతుందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు.*

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్** కనగానపల్లి మండలంలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పర్వతదేవరపల్లి, ముక్తాపురం, మామిళ్లపల్లి గ్రామాల్లో సునీత ప్రచారం నిర్వహించగా.. ముక్తాపురం గ్రామంలో జయహో బీసీ సభ నిర్వహించారు. గ్రామానికి వచ్చిన సునీతకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. పూల వర్షం కురిపిస్తూ.. తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఎక్కడికక్కడ గ్రామాల్లో టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు అలాగే ఈ ఐదేళ్లలో ఎలాంటి అభివృద్ధి జరిగిందో ఒకసారి తెలుసుకోవాలన్నారు. మీ సమస్యలను పట్టించుకునే తీరిక నాయకులకు లేదన్నారు. మరోవైపు ముక్తాపురంలో నిర్వహించిన జయహో బీసీ సభలో సునీత మాట్లాడుతూ.. బీసీలకు అత్యధిక ప్రాధాన్యమించింది ఒక తెలుగుదేశం పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు. వైసీపీలో కార్పొరేషన్లు ఏర్పాటు చేసి చైర్మన్ లను డైరెక్టర్లను నియమించారని కానీ వారికి ఒక్క రుణం కూడా ఇప్పించే అధికారం ఇవ్వలేదన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే బీసీలకు 4,000 పింఛన్ అందిస్తామని తెలిపారు. అంతేకాకుండా చంద్రబాబు బీసీ డిక్లరేషన్ కూడా ప్రకటించారని తెలిపారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బీసీలపై దాడులు పెరిగిపోయాయని.. అనేకమంది

04



## మహాత్మా జ్యోతిరావు పూలేకి
# ఘన నివాళులు

**బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్**

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన వారిలో నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకల సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. దేశంలో మనం స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామంటే మహాత్మా జ్యోతిరావు పూలే గొప్ప

మిగతా 02



# ఘనంగా ఈద్-ఉల్-ఫితర్ వేడుకలు

- **కదిరి ఈద్గా మైదానంలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు**
- **ప్రార్థనలో పాల్గొన్న టిడిపి, వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థులు**
- **ప్రార్థన ముగిసే వరకు పట్టణంలో ట్రాఫిక్ మళ్లింపు**

**కదిరి, మేజర్ న్యూస్ :** నెలరోజుల పాటు ఉపవాస దీక్ష నుండి నెలవంక కనిపించగానే అల్లాను స్మరిస్తూ రంజాన్ పండుగను ముస్లింలు ఘనంగా జరుపు కోవడం ఆనవాయితీగా వస్తోంది. గురువారం పట్టణంలోని ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. పట్టణంలోని ఈద్గా మైదానానికి 8 గంట లకే వేలాది మంది ముస్లిం సోదరులు చేరుకున్నారు. ముస్లిం మత పెద్దలు సమీ వుల్లా మౌలానా, షహ మీర్ ఖాద్రి ప్రార్థనల్లో పాల్గొని ముస్లిం సోద రుల చేత ప్రార్థన లు నిర్వహించారు. ఈ సందర్భంగా రంజాన్ పండుగ విశిష్టతను మత పెద్దలు వివరిం చారు. ప్రార్థనల అనంతరం ముస్లిం సోద రులు ఒకరినొకరు ఆ లింగనం చేసుకొని ఈద్ ముబారక్ శుభా కాంక్షలు తెలుపు కున్నారు. వేలాది మంది ముస్లిం సోదరులు ప్రార్థనల్లో పాల్గొనడంతో స్థల సమస్య ఏర్పడింది. ముస్లిం సామాజిక వర్గాలు ప్రత్యేక ప్రార్థనల కోసం కదిరి- హిందూపురం రహదారిపై

మిగతా 4లో

## 17 నుండి సంగమేశ్వర స్వామి
# బ్రహ్మోత్సవాలు..

**22న కళ్యాణోత్సవం.. 23న రథోత్సవం.. 24న పార్వేట...**

**కరపత్రాలను ఆవిష్కరించిన ఆలయ కమిటీ సభ్యులు**



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

**కూడేరు, మేజర్ న్యూస్ :** జిల్లాలో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 17వ తేదీన ప్రారంభం కానున్నాయి. గురువారం బ్రహ్మోత్సవ వివరాలను తెలుపుతూ ముద్రించిన కరపత్రాలను ఆలయ కమిటీ సభ్యులు స్థానిక దేవాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ... 17వ తేదీన బుధవారం కూడేరు బ్రాహ్మణ బండారు వంశీకుల ఆధ్వర్యంలో గణపతి పూజ గంగపూజ కలశస్థాపన, అంకురార్పణ ధ్వజారోహణం మంగళహారతి కార్యక్రమాలు ఉంటాయన్నారు. 18న రెడ్డివారి సంఘం ఆధ్వర్యంలో శేష వాహనంపై ఊరేగింపు, 19న విడుదల సంఘం వారి ఆధ్వర్యంలో వ్యాగ్రవాహనం, 20న వైశ్య వారి సంఘం ఆధ్వర్యంలో నెమలి వాహనం, 21న కమ్మవారి సంఘం ఆధ్వర్యంలో నంది వాహనం, 22న వాల్మీకి

02

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి పూలే..

### ఫోర్టో చైర్మన్ కరణం హరికృష్ణ



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఫోర్టో ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఫోర్టో చైర్మన్ కరణం హరికృష్ణ మాట్లాడుతూ.. అణగారిన వర్గాల ఆశాజ్యోతి పూలే గా అభివర్ణించారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలలో ఆత్మస్థైర్యం నింపి, వారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన తొలితరం సామాజిక తత్వవేత్త అని పేర్కొన్నారు. నాటి సామాజిక వ్యవస్థలో శూద్ర, అతిశూద్ర కులాల పరిస్థితి దయనీయంగా ఉండేదన్నారు. వీరికి విద్య కూడా నిరాకరించబడిందని తెలిపారు. దానితో తమను కమ్ముకున్న అజ్ఞానం కారణంగా తాము బానిసలు గా మారిన స్థితి గ్రహించి, అనేక అవమానాలు ఎదుర్కొని, సామాజిక అసమానతలకు అజ్ఞానమే కారణమని గ్రహించి, దీనికి చదువొక్కటే పరిష్కారం చూపగలదని విద్యాదానానికి పూనుకున్న మహనీయుడు అని అన్నారు. కార్యక్రమంలో బీసీటియు రాష్ట్ర అధ్యక్షులు బీరప్ప ,రాష్ట్ర కార్యదర్శి ఉమామహేశ్వర్, ఎస్ ఎల్ టి ఏ జిల్లా అధ్యక్షులు ఆదిశేషయ్య,డిటిడబ్లుఎ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్, ఆపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో అరటి పంట దగ్ధం



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కేకే అగ్రహారం గ్రామంలో మంగళ శివరాం కు చెందిన రెండు ఎకరాల అరటి తోట షార్ట్ సర్క్యూట్ తో అగ్నికి ఆహుతైంది. డ్రిప్ పరికరాలతో పాటు వారం రోజుల కు పంటను కోయాల్సిన అరటి గెలలు అగ్నికి ఆహుతై కాలిపోయాయి. వైయస్సార్ సిపి నాయకులు ఆలూరు రమణారెడ్డి విషయం తెలుసుకుని రైతు మంగళ శివరాంకు భరోసాను కల్పించి నీ తోటకి అయ్యే డ్రిప్పు పరికరాలను అందిస్తాను అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రామచంద్ర, జెసిఎస్ మండల కన్వీనర్ బయపరెడ్డి, చేదుల్ల సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి నాయకులు పుల్లా రామ్మోహన్, మాజీ సర్పంచ్ నారాయణ, శ్రీరాములు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపనకు రూ.10,216 విరాళం



డి హీరేహాళ్, మేజర్ న్యూస్ : రాయదుర్గం నియోజకవర్గంలోని బొమ్మనహాళ్ మండలం కొలగేనల్లి గ్రామాల్లో నూతనంగా నిర్మిస్తున్న వాల్మీకి విగ్రహ ప్రతిష్టపానికి రూ. 10216లు వాల్మీకి కుల సభ్యులకు డి హీరేహాళ్ వైసిపి మండల కన్వీనర్ వన్నూరు స్వామి అందజేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ వన్నూరు స్వామి మాట్లాడుతూ రాయదుర్గం నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా వాల్మీకి కులస్తులు ప్రతి గ్రామంలో వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట చేయడం, గర్వ కారణమని, ప్రతి గ్రామంలో వాల్మీకి మహర్షి విగ్రహాలు నిర్మించడం, వాల్మీకి కులస్తులు ఏకదాటి పైన వాల్మీకి మహర్షి కార్యక్రమాలు చేయడంతో వాల్మీకి కులస్తులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాయదుర్గ్ నియోజకవర్గం లో వాల్మీకి కులస్తులు మహర్షిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ మహర్షి అడుగుజాడల్లో నడవాలని వాల్మీకి కులస్తులకు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయ ధనుంజయ లాలప్ప వాల్మీకి కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇరుముడి కట్టుకొని శబరిమలకు బయలుదేరిన స్వాములు

కనేకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని చెరొకట దగ్గర వెలిసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో విషు పూజకు పోయే స్వాములు గురువారం గురు స్వామి తిమ్మప్ప ఆధ్వర్యంలో ఇరుముడి కట్టుకొని శబరిమల శ్రీ అయ్యప్ప స్వామి దర్శనానికి బయలుదేరారు. ఈ సందర్భంగా గురుస్వామి తిమ్మప్ప, నాగప్ప మాట్లాడుతూ కనేకల్ దేవాలయము నందు మాల వేసుకొని దీక్ష చేపట్టిన వేలూరు బసవరాజు స్వామి, సిద్దు స్వామి, రాజశేఖర్ స్వామి దీక్ష ముగించుకొని గురువారం ఇరుముడి కట్టుకొని శబరిమల అయ్యప్ప స్వామి దర్శనానికి బయలుదేరినారని తెలిపారు. ఈ సందర్భంగా స్వామివారికి ఉదయాన్నే గంగపూజ నేయి అభిషేకం పంచామృత అభిషేకం నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు టీ నాగభూషణం, అన్నదాన సమితి ప్రధాన కార్యదర్శి రాపా ప్రకాష్ రాయల్, ట్రెజరర్ సుధాకర్, వేలూరు మరియప్ప బండే గౌడ, చెన్నప్ప, భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు



కనేకల్, మేజర్ న్యూస్ : నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టి రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని నమాజ్ నిర్వహించారు. రాంనగర్ నందు గల ఈద్గా మరియు మండల వ్యాప్తంగా ఉన్న ఆయా ఈద్గాలో ముస్లింలు పెద్ద సంఖ్యలో హజరై రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

## వైకాపా ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

### అణగారిన వర్గాల ఆశాజ్యోతి పూలే

### - ఉరవకొండ వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వర్ రెడ్డి

ఉరవకొండ, మేజర్ న్యూస్ : అణగారిన, అట్టడుగు వర్గాల పట్ల అత్యధికులు అణచివేత ధోరణి ప్రదర్శిస్తూ, అంటరానితనం రాజ్యమేలుతున్న తరుణంలో మహాత్మ జ్యోతిరావ్ పూలే అడుగు వర్గాలకు ఆశాజ్యోతి గా అండగా నిలిచారని ఉరవకొండ వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి వై. విశ్వేశ్వర్ రెడ్డి ఉన్నారన్నారు. గురువారం మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతిని పురస్కరించుకుని స్థానిక వైకాపా కార్యాలయంలో మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పూలే జయంతి సందర్భంగా కేకు కోసం సంబరాలు చేసుకున్నారు. సమాజంలో అణగారిన అట్టడుగు వర్గాల ప్రజలకు సమాన హక్కుల సాధన కోసం పూలే ఎన్నో పోరాటాలు చేశారని కొనియాడారు. సమాజంలో సాంఘిక దురాచారాల కట్టడికి తన వంతు కృషి చేసినట్లు తెలిపారు. బాల వివాహాలు, రెండు గ్లాసుల పద్ధతి వంటి దురాచారాలను రూపుమాపేందుకు అనేక



ఉద్యమాలను చేసినట్లు కొనియాడారు. మహిళలు చదువుకునేలా వారిలో చైతన్యం నింపారని చెప్పారు. ఆయన ఆశయ స్ఫూర్తిని కొనసాగించేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో విడపనకల్లు ఎంపీపీ కరణం పుష్పావతి, మాజీ ఎంపీపీ చందా చంద్రమ్మ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ బోయ సుశీలమ్మ ఎంపీటీసీ ఈడిగ ప్రసాద్, వెంకట్ రెడ్డి, పార్టీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షులు వీరన్న, మాజీ ఎంపీపీ ఏసీ ఎర్రి స్వామి, చిన్న బీమా తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలేకి ఘన నివాళులు..

### బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబా పూలే



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా పరిషత్ ఆవరణలో ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి అనంతపురం జిల్లా ఎస్టియు జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన మహాత్మా జ్యోతిబా పూలే 198వ జయంతి వేడుకల సందర్భంగా జిల్లా నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మహిళలు, బాలికల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తామన్నారు. జ్యోతిబా పూలే ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమణారెడ్డి రామాంజనేయులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యుడు రాష్ట్ర కౌన్సిలర్ సురేష్ బాబు జిల్లా అదన ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ జిల్లా నాయకులు మురళీకృష్ణ సురేష్ మల్లికార్జున కృష్ణమూర్తి నాయుడు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 17 నుండి సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు..

▸▸ మొదటి పేజీ తరువాయి

వారి సంఘం ఆధ్వర్యంలో ఐరావత వాహనం 24న కుమ్మరి వారి సంఘం ఆధ్వర్యంలో అశ్వ వాహనం పై స్వామివారు ఊరేగుతారన్నారు. 25న పోనుగంటి ఆర్యవైశ్య సంఘం ఆకులేడు గ్రామస్తుల ఆధ్వర్యంలో వసంతోత్సవం త్రిశూల స్నానం ఉంటుందని తెలిపారు. 22న సోమవారం కళ్యాణోత్సవం, 23న మంగళవారం రథోత్సవం, 24న బుధవారం పారువేట ఉత్సవ కార్యక్రమం ఉంటుందన్నారు. కావున ఈ కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపన కు పాత్రులు కావాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రామదుర్గం కిష్టప్ప, కమిటీ సభ్యులు మేడ శంకర్ రెడ్డి, రెంటాల శ్రీనివాసులు, వై అలివేలమ్మ, మీనుగా లీలావతి, పద్మావతి, ఆలయ సిబ్బంది సాయి, ఆలయ అర్చకులు మహేష్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న మెట్టు..



కనేకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఎన్.హనుమపురం గ్రామంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న మెట్టు గోవిందరెడ్డి తనయుడు మెట్టు విశ్వనాథ్ రెడ్డి మండు ఎండను లెక్కచేయ కుండా ప్రచారంలో దూసుకెళుతున్నాడు. ఎన్.హనుమపురం గ్రామంలో స్థానిక పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి మెట్టు కార్యక్ర మం భాగంగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన మెట్టు విశ్వనాథ్ రెడ్డికి పూలదండలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రం పంపిణీ చేస్తూ ప్రతి ఒక్కరిని మర్యాదపూర్వకంగా కలిసి మీ అమూల్యమైన ఓటును ఫ్యాను గుర్తుపై వేసి రాయదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవింద రెడ్డి ని, అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి శంకర్ నారాయణను అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పద్మావతి రూరల్ బ్యాంక్ అధ్యక్షులు పైనేటి తిమ్మప్ప చౌదరి రాయదుర్గం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలేకి ఘన నివాళులు

▸▸ మొదటి పేజీ తరువాయి

వ్యక్తులు వారు చేసిన కృషి కారణమన్నారు. చరిత్రలో జ్యోతిబాపూలే బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి గా నేటికీని కీర్తింపబడుతున్నారని తెలిపారు. నేటి యువత జ్యోతిబా పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. జ్యోతిరావు పూలే ఆనాడే అంటరానితనం, కులవివక్షత నిర్మూలన, మహిళోద్ధరణ, విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. జిల్లాలో మహిళల నిష్పత్తి శాతం పెరిగిందన్నారు. జరగబోయే సాధారణ ఎన్నికల్లో మహిళలు ఎక్కువ శాతం బయటికి వచ్చి ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. రాబోయే రోజుల్లో బీసీ వెల్ఫేర్, ఐసిడిఎస్, సాంఘిక సంక్షేమ శాఖల తరపున మహిళల అభివృద్ధికి అవసరమైన అన్ని రకాల కార్యక్రమాలు చేపట్టాలని, ఇందుకోసం అధికారులు అంతా కలిసికట్టుగా పని చేయాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, మహిళలు, బాలికల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తామన్నారు. కేజీబీవీ, ఇతర పాఠశాలల జిల్లా విద్యార్థులు రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి పోటీలలో పాల్గొనాలని, బహుమతులు గెలవాలని ఆకాంక్షించారు. జ్యోతిబా పూలే ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్ రావు, ఎస్డీసి ఆనంద్, డిపిఓ ప్రభాకర్ రావు, ఐసిడిఎస్ పిడి బిఎన్.శ్రీదేవి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి రామసుబ్బారెడ్డి, ఐ.అండ్.పీఆర్ డిఐపీఆర్ఓ గురుస్వామి శెట్టి, కలెక్టరేట్ ఏవో అంజన్ బాబు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## జ్యోతిరావు పూలే ఆశయ స్ఫూర్తిని కొనసాగిద్దాం

ఉరవకొండ, మేజర్ న్యూస్ : బడుగు, బలహీన, అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావ్ పూలే అని, మహనీయుని ఆశయ స్ఫూర్తిని కొనసాగిద్దామని దళిత గిరిజన హక్కుల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మీనుగ గోపాల్, సామాజిక కార్యకర్త పాల్తూరు ఆనందరాజు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావ్ పూలే 197 వ జయంతి వేడుకలను దళిత గిరిజన హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అక్కడ ఉన్న మహనీయులు జ్యోతిరావ్ పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. సమాజంలో దురాచారాలు, మూఢనమ్మకాలు, కుల వ్యవస్థ, స్త్రీ అణచివేత పై పోరాడిన సత్యశోధకుడు, తొలి సామాజిక తత్వవేత్త మహాత్మా జ్యోతిరావ్ పూలే తెలిపారు. మహిళలు చదువుకునే విధంగా వారిని ఆయన చైతన్య పరచారని గుర్తు చేశారు. మహనీయుని ఆశయ సాధన కోసం పునరంకితం అవుదామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గాంధీ హరిజన హాస్టల్ కమిటీ ఉపాధ్యక్షులు మోపిడి వన్నూరు స్వామి, జ్యోతిబాపూలే కమిటీ సభ్యులు చాబాల ఈశ్వరయ్య, బండి గోపీనాథ్, ఆమిద్యాల నారాయణస్వామి, హెూతూరు నెట్టికంటయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పవిత్ర రంజాన్ పండుగ ( ఈద్-ఉల్-ఫితర్ ) ను పురస్కరించుకొని ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా గురువారం పట్టణంలోని ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేశారు. బంధువులు, మిత్రులతో కలిసి రంజాన్ పండుగ వేడుకలను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. రంజాన్ మాసంలో కఠిన ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో చేసిన ప్రార్థనలు, జకాత్, పిత్రా దానధర్మాలు సోదర భావాన్ని పెంచుతాయని గుర్తు చేశారు.

### ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ సందర్శించిన

## టీటీడీ బోర్డ్ మెంబర్ అశ్వర్థ్ నాయక్



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం పట్టణంలోని ఆర్‌డీటీ ఆసుపత్రి ఎదురుగా ఉన్న ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయాన్ని గురువారం టీటీడీ బోర్డ్ మెంబర్ అశ్వర్థ్ నాయక్ సందర్శించారు. ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ జరుగుతున్న సేవా కార్యక్రమాలు, వార్త పత్రికలు, సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్నానని, మీ కార్యక్రమాలు తరచూ చూస్తుంటానని, మీరు మరిన్ని సేవలు అందించాలన్నారు. మీ ట్రస్ట్ చాలా అద్భుతం అన్నారు. భవిష్యత్తులో మీ ట్రస్ట్ కు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో అందించిన సేవలకు సహకరిస్తున్న సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వైస్ ఛైర్మెన్ సురేష్, ప్రధాన కార్యదర్శి హరి, సభ్యులు లోకేష్, తిప్పేస్వామి, శివశంకర్ నాయక్, ధనుంజయ నాయక్, తదితరులు హాజరయ్యారు.

## మౌలిక వసతులు కల్పించి గ్రామాల అభివృద్ధి చేస్తాం

### ఎన్నికల ప్రచారంలో అమిలినేని కుటుంబం



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** బ్రహ్మసముద్రం మండలం ముప్పులకుంట గ్రామంలో తెలుగుదేశం, బీజేపీ, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు సతీమణి రమాదేవి, కుటుంబ సభ్యులు ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ప్రస్తుత ప్రభుత్వ పనితీరును ఎలా వుందనే విషయాన్ని గ్రామస్థులను అడగ్గా, గ్రామస్థులు స్పందిస్తూ, రోడ్లు వేయకపోవడంతో పాటు ఆయా కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వలన దోమలబెడదతో అనారోగ్యం పాలవుతున్నామనీ, ముఖ్యంగా వాటర్ ట్యాంక్ ల ద్వారా సరఫరా అయ్యే నీరు అపరిశుభ్రంగా వున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పకుండా గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించి గ్రామాల అభివృద్ధికి చర్యలు చేపడతామని భరోసా ఇచ్చారు. అందుకు ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## గొడవలు, అల్లర్లు లేని ఎన్నికలే లక్ష్యం..

### ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవచ్చు

### పోలీసుల ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ బలగాల ఫ్లాగ్ మార్చ్



**గుమ్మగట్ట, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం డీఎస్పీ బి శ్రీనివాసులు గొడవలు, అల్లర్లు లేని హింసారహిత ఎన్నికలే తమ లక్ష్యమని ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా గురువారం గుమ్మగట్ట మండలములో కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. కళ్యాణదుర్గం డీఎస్పీ బి.శ్రీనివాసుల పర్యవేక్షణలో కొనసాగిన ఈ కవాతు ద్వారా ప్రజల్లో భరోసా కల్గింది. ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు వేసేలా పోలీసులు పరిస్థితులు కల్పించడమే ఈ కవాతు ఉద్దేశ్యమని డీఎస్పీ పేర్కొన్నారు. గుమ్మగట్ట మండల పరిధిలోని 75- వీరాపురం, పూలకుంట, గోనబావి, తాళ్లకేర గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్‌ను నిర్వహించారు. ఈ ఫ్లాగ్ మార్చ్‌లో రాయదుర్గం రూరల్ సర్కిల్ సి.ఐ జె. ప్రసాద్ బాబు, ఎస్సై ఎం. వెంకటేశ్వరులు (గుమ్మగట్ట పీఎస్) మరియు బిఎస్ఎఫ్ ఇన్స్పెక్టర్ సుమిత్ కుమార్ శర్మ, సబ్ ఇన్స్పెక్టర్లు మనోజ్ కుమార్, రాజన్ త్యాగి, కుల్దీప్ సింగ్ రాథోడ్ లు మరియు 60 మంది సిబ్బంది పాల్గొన్నారు.

## వీరశైవ లింగాయత్ ఆత్మీయ సమ్మేళనంలో అమిలినేని

▸▸ మొదటి పేజీ తరువాయి

అవకాశాలు మెండుగా కల్పించి అవకాశాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రాయదుర్గం ఎమ్మెల్యే బీజేపీ నాయకు లు కాపు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాలు నుండి రాష్ట్ర ప్రజలు పడుతున్న ఇబ్బం దులను అధిగమించాలంటే మీరు ఓటు సైకిల్ కి వేసి మీకు మీరే విముక్తిని ప్రసాదించుకోవాలని సూచించారు మళ్లీ జగన్ అధికారం చేపడితే రాష్ట్రం మరో బీహార్ అవుతుందని కాబట్టి ప్రతి ఒక్కరు ఎన్డీఏ కూటమి అభ్యర్థి అయిన సురేంద్రబాబును ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. జగన్ మోసపూరిత మాటలను నమ్మొద్దని గడచిన ఐదేళ్లలో ముఖ్యమంత్రిగా జగన్ తాడేపల్లి ప్యాలెస్ కు పరిమితమయ్యారని ఆడపా దడప ప్రజల్లోకి వచ్చినప్పుడు కూడా పరదాలు కట్టుకొని ప్రజా సమస్యలను పట్టించుకోవడమే లేదన్నారు. ఎన్నికలప్పుడే జగన్ కు ప్రజలు గుర్తుకు వస్తారని గత ఎన్నికల్లో కూడా అమలు కానీ తప్పుడు హామీలు ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని



అన్నారు. గత ఎన్నికల్లో సంపూర్ణ మద్యపాన నిషేధం విధించిన తర్వాతే ఎన్నికల్లో ప్రజలను ఓట్లు అడుగుతానని చెప్పిన జగన్ ఏ మొహం పెట్టుకుని ఓట్లు అడుగుతావని అన్నారు తల్లిని చెల్లిని మోసం చేసిన జగన్ కు ప్రజలను మోసం చేయడంలో పెద్ద విషయమేమీ కాదన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో మోసాలు తప్ప ప్రజా సంక్షేమం ఏనాడు పట్టించుకోలేదని అన్నారు. అందువలన టిడిపి బిజెపి జనసేన కూటమి అభ్యర్థులైన అమిలినేని సురేంద్రబాబును అంబికా లక్ష్మీనారాయణ ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాల్సిన అవసరం మనందరి పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తాలూకా వీరశైవ లింగాయత్ సోదర, సోదరి మణులు తాలూకా వీరశైవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.







## సేవా దృక్పథానికి, సహనానికి ప్రతీక రంజాన్ పండుగ : ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

### ఈద్ ముబారక్ బాయ్ : కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, కేతిరెడ్డి సాయి ప్రతాపరెడ్డి

**తాడిపత్రి మేజర్ న్యూస్:** సేవా దృక్పథానికి, సహనానికి ప్రతీక రంజాన్ పండుగ అని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. రంజాన్ పార్వదినాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పట్టణంలోని తన నివాసంలో గురువారం ముస్లింలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, కేతిరెడ్డి సాయి ప్రతాపరెడ్డి కలిసి పట్టణ లోని ఈద్గా వద్ద ముస్లింల వద్దకు వెళ్లి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపి అలాయ్ బలాయ్ తీసుకున్నారు. నెలరోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లింలు తమ కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ముస్లిం సోదరులు అల్లా దీవెనలు నిండుగా అందుకోవాలని ఆకాంక్షించారు. మతసామరస్యా నికి ముస్లిం సోదరుల ఐక్యత నిలువెత్తు నిదర్శనం అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా నెలరోజుల కఠిన ఉపవాస దీక్షతో క్రమశిక్షణ, ఆధ్యాత్మిక చింతన, దాతృత్వం, ప్రేమ, దయ, సోదర భావం ఐక్యతను పెంపొందిస్తాయని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తో పాటు ఆయన సోదరులు అన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ మత పెద్దలు, ముస్లింలు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సురేంద్ర బాబు కార్యాలయం ప్రారంభించిన కారదేశ్వర స్వామి మఠం పీటాధిపతి



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం పట్టణంలోని ప్రజా వేదిక వద్ద నూతనంగా నిర్మించిన కళ్యాణదుర్గం తెలుగుదేశం, బీజేపీ, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు కార్యాలయాన్ని కారదేశ్వర మఠం పీటాధిపతి శ్రీమాన్ నిరంజన్ ప్రణవ స్వరూపి శ్రీ శ్రీ నారద నీర బసవ స్వామి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సురేంద్ర బాబు బావమరిది రాజగోపాల్, దేవినేని నవీన్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## ఒంటే వాహనంపై శ్రీ నెట్టికంటుడి ఊరేగింపు

### ఘనంగా ఆలయ ప్రాంగణంలో లంకా దహనం

**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండల పరిధిలోని కసాపురం గ్రామంలో వెలసిన సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి దేవస్థానం నందు క్రోధి నామ సంవత్సర ఉగాది మహోత్సవాలు కార్యక్రమంలో భాగంగా గురువారం శ్రీ కాశీ విశాలాక్షి సమేత శ్రీ విశ్వేశ్వర స్వామి వార్ల దేవాలయం వద్ద ఉష్ట్ర(ఒంటె) వాహనంపై ఆంజనేయ స్వామి ఉత్సవ మూర్తికి అర్చన, వేదగోష్టి, మంగళ హారతి నిర్వహించారు. అనంతరం దేవాలయ ప్రాంగణం వద్ద లంకాదహనము (బాణాసంచ వేడుక) కార్యక్రమం, మరియు ప్రాకారోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ, వై భద్రాజి ధర్మకర్తల మండలి చైర్మన్, సభ్యులు, ఆలయ అధికారులు, వేద పండితులు, అర్చకులు, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.



### ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన అమిలినేని



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం పట్టణం ముస్లిం సోదరుల ఆహ్వానం మేరకు కళ్యాణదుర్గం తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీల కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు ఈద్గా మైదానంలో ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అమిలినేటి వెంట అల్లుడు దేవినేని అవినాష్, తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

### 96 టెట్రా పాకెట్లు స్వాధీనం - ఎస్సై



**డి హిరేహల్, మేజర్ న్యూస్ :** అక్రమంగా కర్ణాటక మద్యం తరలిస్తున్న వ్యక్తిని పట్టుకొని, అతని వద్ద నుండి 96 టెట్రా పాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండల పరిధిలోని ఓబులాపురం చెక్‌పోస్ట్ వద్ద ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి వాహనాలు తనిఖీ చేపడుతుండగా రాయదుర్గం పట్టణం లక్ష్మీ బజార్ కి చెందిన సునీల్ అనే వ్యక్తి పక్క రాష్ట్రం నుంచి కర్ణాటక మద్యం ద్విచక్ర వాహనంలో తరలిస్తుండగా అతని దగ్గర ఉన్న టెట్రా పాకెట్ల, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ త్వరలో జరగబోయే ఎన్నికల సందర్భంగా జిల్లా ఎస్పీ ఆదేశాల ప్రతిరోజు మండలంలోని వాహనాలు తనిఖీ చేయడం, గ్రామాలలో అల్లర్లు కాకుండా గస్తీ ఏర్పాటు చేయడం, మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతిదినం నిఘ నిర్వహించినట్లు ఎస్సై తెలిపారు. మండలంలోని గ్రామాలలో ప్రజలు ప్రశాంతంగా ఉండాలని, గ్రామాలలో అనుమానిత వ్యక్తులు తిరిగిన, పేకాట మద్యం తదితర కార్యకలాపాలు చట్ట విరుద్ధమని ఆయన ప్రజలకు సూచించారు. గ్రామాలలో స్నేహపూరితగా ప్రజలు వ్యవహరించాలని ఆయన మండల ప్రజలకు ఎస్ఐ విజ్ఞప్తి చేశారు.



## ఘనంగా ఈద్-ఉల్-ఫితర్ వేడుకలు

మొదటి పేజీ తరువాయి

కూర్చొని సైతం పలువురు ముస్లిం సోదరులు ప్రార్థనలు నిర్వహిం చుకున్నారు. ఎండ వేడిమి ఎక్కువగా ఉండటంతో ఈగ మైదానం లో చల్లటి నీటిని సైతం కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు. ఈ ప్రార్థనలో మాజీ మంత్రి మహమ్మద్ షాకీర్, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్, వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్ అహ్మ ద్, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఎస్ షాన వాజ్, వైసిపి నాయకులు పరికి సాధిక్, సాదత్ అలీఖాన్, ఎస్ఎండి ఇస్మాయి ల్, టిడిపి నాయకులు పవన్ కుమార్ రెడ్డి, డైమండ్ ఇర్ఫాన్, బాహావుద్దీన్ , కౌన్సిలర్లు కే.ఎస్ షబ్బీర్, సీఏ ఇస్మాయిల్, మహబూబ్ బాషాతో పాటు పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు పాల్గొన్నారు. కాగా రంజాన్ పర్వదినం సందర్భంగా ఈద్గా మైదా నంలో ముస్లిం సోదరులు తరలిరాగా.. కదిరి డిఎస్పి శ్రీలత ఆధ్వర్యంలో పట్టణ సీఐ పుల్లయ్య, ఎస్సైలు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. వేమారెడ్డి కూడలి నుండి టవర్ క్లాక్ కోడెల వరకు వాహ నాలు వెళ్ళకుండా ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టారు. ప్రార్థన మూసినంతరం తిరిగి యధావిధిగా వాహన రాకపోకలు కొనసాగాయి.

## జోరుగా వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు ఎన్నికల ప్రచారం



**శింగనమల మేజర్ న్యూస్ :** సామాన్యుడికి అడుగడుగునా ప్రజ లు నీరాజనం డ్యాన్సలతో దుమ్ము లేపిన మహిళలు శింగనమల మం డలం పెరవలి, పెద్ద జలాల పురం జూలా కాలవ అలంకరాయుని పేట కొరివిపల్లి గ్రామంలో "మన ఊరికి మన వీరా" కార్యక్రమంలో భాగంగా వైయస్సార్ గడపగడపకు ఎన్నికల ప్రచారాన్ని వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, ఏడిసిసి బ్యాంక్ చైర్మన్ లిఖిత, ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డి, మాజీ ఏడిసిసి బ్యాంక్ చైర్మన్ పామిడి వీరాంజనేయులు, సింగిల్ విండో ప్రెసిడెంట్ బొమ్మన శ్రీరామ్ రెడ్డి మరియు పార్టీ శ్రేణులతో కలసి వీరాంజనేయులు చేపట్టారు. హారతులతో మహిళలు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, పథకాలు ఇలానే కొనసాగాలంటే మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాలని కోరారు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** పట్టణంలోని రంజాన్ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాయదుర్గం పట్టణంలోని బళ్లారి రోడ్డు ఈద్గా కాలేజ్ ప్రాంగణంలో కాజీ మహమ్మద్ సైపుల్ల ఆధ్వర్యంలో పట్టణ ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో, ప్రార్థనలు నిర్వహించి నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు ఖాజీ మహమ్మద్ సైపుల్ల మాట్లాడుతూ గత 30 రోజుల నుండి నియోజకవర్గ ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలు నిర్వహించి, రంజాన్ మాసానా వేడుకలు నిర్వహించుకోవడం, ముస్లిం గురువులైనటువంటి మహమ్మద్ ప్రవక్తను, అల్లాను స్మరించి ప్రార్థనలు నిర్వహించడం ఇస్లాం యొక్క ముఖ్య ఉదేశమన్నారు. మహమ్మద్ ప్రవక్త అడుగుజాడల్లో ప్రతి ఒక్క ముస్లిం సోదరులు నడవాలని ఇస్లాం ధర్మాన్ని ప్రతి ముస్లిం పాటించాలన్నారు. అనంతరం ముస్లిం సోదరులు ప్రార్థనలు చేసి ఆప్యాయంగా ఆ లింగం చేసుకోవడం జరగడం అయినది. ఈద్గా మైదానంలో ప్రవర్త ను స్మరిస్తూ మైదానం అల్లా నామస్మరణం మారు మోగింది. ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులను తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి కాల్వ శ్రీనివాసులు, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముస్లింలు పాల్గొన్నారు.

### అబ్జర్వర్ల రాక దృష్ట్యా జాగ్రత్తగా

## ఏర్పాట్లు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:** ఎన్నికల అబ్జర్వర్ల రాక దృష్ట్యా జాగ్రత్తగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి (ఐఏఎస్) ఆదేశించారు. జిల్లాకు సాధారణ ఎన్నికల అబ్జర్వర్ ల రాక నేపథ్యంలో గురువారం అనంతపురం నగరం లోని ఆర్.అండ్.బి అతిథి గృహంలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆర్.అండ్.బి అతిథి గృహంలో అవసరమైన మరమ్మతులు శాశ్వతంగా నిలిచేలా చేపట్టాలని, అతిథి గృహాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అవసరమైన చైర్స్, టేబుల్స్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని, రాజీ లేకుండా ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నియోజకవర్గానికి ఒక నోడల్ అధికారిని ఏర్పాటు చేయాలని, అబ్జర్వర్లకు అవసరమైన రిపోర్టులను సకాలంలో అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అబ్జర్వర్ల కోసం ఏర్పాటుచేసిన అధికారుల టీంలు నిత్యం అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, ఆర్డీఓ జి.వెంకటేష్, ఆర్.అండ్.బి ఎస్ఈ ఓబుల్ రెడ్డి, నోడల్ అధికారులు, లైజన్, ఆర్.అండ్.బి అధికారులు పాల్గొన్నారు.

## గుంతకల్లులో వైఎస్ఆర్ పార్టీ ఖాళీ

### - గుమ్మనూరు జయరాం

**వైకాపా నుంచి భారీగా చేరికలు...**

**ముగ్గురు కౌన్సిలర్లు, నాలుగురు వార్డు ఇన్చార్జిలు**

**చేరిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తాం**

**మరికొన్ని చేరికలు జరుగుతాయన్న గుమ్మనూరు జయరాం**



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** అధికార పార్టీ ఖాళీ చేసుకోవాల్సిన అవసరం ఉందని ఇకనుండి ఎమ్మెల్యే వైవిఆర్ దుకాణం బంద్ అని ఎన్డీఏ కూటమి అభ్యర్థి మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం స్పష్టం చేశారు. గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అధికార పార్టీ వైకాపా నుండి గుంతకల్లు వివిధ వార్డులకు సంబంధించిన కౌన్సిలర్లు ఆయా వార్డుల ఇన్చార్జులు వక్ బోర్డ్ జిల్లా కార్యదర్శి అహ్మద్ భాష తదితరులు తెలుగుదేశం పార్టీ లోకి చేరారు. 15వ వార్డు నుంచి తాడూరు గోపి, 32వ వార్డు కౌన్సిలర్ వై సుధాకర్, 9వ వార్డు కౌన్సిలర్ పి రవీంద్ర కుమార్, ఐదవ వార్డ్ కౌన్సిలర్ భాస్కర్, 35వ వార్డు మాజీ కౌన్సిలర్ అహ్మద్ భాష, 37వ వార్డు లలిత తదితర వార్డ్ ఇన్చార్జిలు, కౌన్సిలర్లు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ అవమానాలు పడుతూ వైకాపా పార్టీలో కొనసాగడం కంటే బయటికి వచ్చి ఆత్మాభిమానంతో బతకాలని పిలుపునిచ్చారు. వైకాపా నుండి తెలుగుదేశం లోకి వచ్చిన కౌన్సిలర్లకు ఇన్చార్జిలకు సముచిత స్థానం కల్పిస్తామని ఈ సందర్భంగా జయరాం వారికి హామీ ఇచ్చారు. వైకాపా గుంతకల్లు దుకాణం మూసుకోవా ల్సిందని ఆయన స్పష్టం చేశారు. ఆ పార్టీ ఖాళీ అయిపోతుందని జోస్యం చెప్పారు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో గుమ్మనూరు సోదరులు నారాయణస్వామి, శ్రీనివాసులు, బండారు ఆనంద్, ముక్కన్న గారి గుణ శేఖర్, కెసి హరి, కోడి శీన, ఎస్ కృష్ణారెడ్డి, ఏపీ రవి, బూదల ప్రభాకర్, యుగంధర్, రమేష్ తదితరులు ఉన్నారు.

## బీసీలను మోసం చేసిన పార్టీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ



మొదటి పేజీ తరువాయి

బీసీలపై కేసులు పెట్టించిన వ్యక్తి ప్రకాష్ రెడ్డి అని విమర్శించారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలకు ఏం న్యాయం జరిగిం దన్నది ఒకసారి ఆలోచించుకోవాలన్నారు. ముఖ్యంగా రాప్తాడు నియోజకవర్గంలో.. వైసిపి పై బీసీలు ఎంత ఆగ్రహంగా ఉన్నారన్నది వచ్చే ఎన్నికల్లో చూస్తారన్నారు. మరోవైపు ఈ ఐదేళ్లపాటు పార్టీ కోసం ఎవరైతే కష్టపడ్డారో వారికి మాత్రమే ప్రాధాన్యత ఉంటుందని పరిటాల సునీత స్పష్టం చేశారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న కేసులు ఎదురవుతున్న పార్టీ కోసం చాలామంది నాయకులు నిలబడ్డారని వారికి ఎప్పటికీ మేము అండగా ఉంటామన్నారు.

### తెలుగుదేశంలో పార్టీలోకి కొనసాగుతున్న వలసలు

రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు కొనసాగుతున్నాయి. తాజాగా రామగిరి మండల కేంద్రానికి చెందిన పూజారి నల్లప్ప, ఆత్మకూరు మండలం పంపనూరు తాండా నివాసి దేశే నాయక్ వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. మాజీ మంత్రి పరిటాల సునీత వెంకటాపురం క్యాంప్ కార్యాలయంలో వీరికి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. మరోవైపు అనంతపురం రూరల్ మండలం ఇటుకలపల్లి గ్రామం నుంచి 8కుటుంబాలు, కనగానపల్లి మండలం, తగరకుంట గ్రామానికి మరికొందరు నాయకులు కూడా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని నమ్మి వచ్చిన మీకు కచ్చితంగా తగిన ప్రాధాన్యం ఉంటుందన్నారు. వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చే వారు ఎవరైనా సరే రావచ్చుని.. ఎవరికీ భయపడాల్సిన పని లేదని సునీత అన్నారు. పార్టీలోకి చేరిన వారి వివరాలు ఇలా ఉన్నాయి. ఇటుకలపల్లి గ్రామం నుంచి అన్నగిరి మల్లేష్, అన్నగిరి ఆంజనేయులు, ఏ.చంద్రశేఖర్, ఏ.లలిత, ఏ.శివయ్య, ఏ.మల్లికార్జున, బి.రాజు, కే. శంకర్, కనగానపల్లి మండలం తగరకుంటకు చెందిన గంగాధర్, డీలర్ నాగేష్ తదితరులు ఉన్నారు.

## టిడిపిలోకి 30కుటుంబాలు చేరిక

### కాల్వ శ్రీనివాసులు గెలిపించడానికి వైసీపీని వీడి టిడిపిలోకి చేరిక



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** రాయదుర్గం రూరల్ పరిధిలోని కదరంపల్లి గ్రామానికి చెందిన 30 కుటుంబాలు వైసీపీ పార్టీని వీడి కాల్వ శ్రీనివాసులు ఆధ్వర్యంలో తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు. రాయదుర్గం పట్టణంలోని కాల్వ శ్రీనివాస్ నివాసంలో కదరంపల్లి గ్రామానికి చెందిన వైసిపి పార్టీ 30 కుటుంబాలు కాల్వ శ్రీనివాసులు నాయకత్వాన్ని బలపరచడానికి గురువారం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నివాసంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా టిడిపి పార్టీ లోకి చేరిన వారు బొమ్మయ్య నాగార్జున ఎర్రి స్వామి కృష్ణ మూర్తి ధనుంజయ నాగేంద్ర రమేష్ రవి మల్లికార్జున గంగాధర్ నాగరాజు చిన్న మూర్తి హనుమంతు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి కదరంపల్లి గ్రామంలో అభివృద్ధిని ఉంచుకోకుండా పత్రిక ప్రకటనలకే పరిమితమైన వైసీపీ ప్రభుత్వాన్ని విడాల్సి వచ్చిందని వారు అన్నారు. రాయదుర్గం గత ప్రభుత్వంలో గ్రామాల నుండి నియోజకవర్గంలో వరకు అభివృద్ధి చేసిన వ్యక్తి కాల్వ శ్రీనివాసులు నాయకత్వాన్ని బలపరచడానికి మేము స్వచ్ఛందంగా పార్టీలో చేరి కాల్వ శ్రీనివాసులు గెలిపించడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని వారన్నారు. అనంతరం పార్టీలో ఒక ఆహ్వానించిన కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ రాక్షసి పాలన అంతం చేయడానికి రాష్ట్ర ప్రజలు, రాయదుర్గం అభివృద్ధి చేసుకోవడానికి నియోజకవర్గ ప్రజలు స్వచ్ఛందంగా తెలుగుదేశం కూటమిని గెలిపించడానికి శక్తివంచనీయ లేకుండా ప్రజలందరూ కృషి చేస్తున్నారని ఆయన నియోజకవర్గ ప్రజలను కొనియాడారు. రాయదుర్గం నియోజకవర్గాన్ని అభివృద్ధిని చేయడమే నా ముఖ్య ఉద్దేశమని, త్వరలో రాయదుర్గం నియోజకవర్గ మేనిఫెస్టో కూడా విడుదల చేస్తున్నట్లు ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నాయకులకు ఇతర పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలోకి చేరిన వ్యక్తులకు ఎల్లప్పుడు నేను వారికి అండగా ఉంటానని, ప్రలోభాలకు గురి చేసే వ్యక్తులను నమ్మకుండా త్వరలో జరగబోయే తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నాయన నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారికి ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మంజునాథ్ గౌడ్, మండల కన్వీనర్ కురువ హనుమంతు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లికార్జున, భోజరాజు తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మరసనపల్లి క్రికెట్ టోర్నమెంట్ విజేత ఆలు దొడ్డేరి కదంబ లయన్స్ జట్టు



అగళి మేజర్ న్యూస్: బొమ్మరసనపల్లి టెన్నిస్ బాల్ మెగా క్రికెట్ టోర్నమెంట్ లో కర్ణాటక కు చెందిన హాలుదొడ్డేరి కదంబ లయన్స్ జట్టు విజేతగా నిలిచింది. గురు వారం జరిగిన ఫైనల్ మ్యాచ్ లో బ్యాడ్ బాయ్స్ బొమ్మరసనపల్లి అటాకర్స్ జట్టు మరియు హాలుదొడ్డేరి కదంబ లయన్స్ జట్టు పోటీపడ్డాయి. మొదటి బహుమతి గెలుపొందిన ఆలు దొడ్డేరి కదంబ లయన్స్ జట్టుకు స్టేట్ బ్యాంకు ఉద్యోగి మంజునాథ్ చేతుల మీదుగా 20 వేల రూపాయలు నగదు బహుమతి, రన్నర్స్ టీం బ్యాడ్ బాయ్స్ బొమ్మరసనపల్లి అటాకర్స్ కు బొమ్మరసనపల్లి గ్రామానికి చెందిన హరీష్ మహేష్ చేతుల మీదుగా 10వే ల రూపాయల బహుమతితో పాటు సీల్డ్ మెడల్స్ ట్రోఫీలను అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలు దొడ్డేరి కదంబ లయన్స్ గెలిచిన జట్టును స్టేట్ బ్యాంకు ఉద్యోగి మంజునాథ్ అభినందించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు భోజన వసతి రెండు రోజులపాటు బొమ్మరసనపల్లి గ్రామానికి చెందిన విజయ్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ రఘు నరసింహారాజులు ఏర్పాటు చేశారు.

# బ్రాహ్మణపల్లి అరవకూరులో కాంగ్రెస్ ప్రచారం..



కూడేరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి అరవకూరు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వై మధుసూదన్ రెడ్డి ఎన్నికల ప్రచారం విస్తృతంగా నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ హామీలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ నాయకులు నిఖిల్ రెడ్డి, అవినాష్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సోనియా శీను, జిల్లా కార్యదర్శి ఓబులేసు, మైనార్టీ అధ్యక్షులు అబ్బాస్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మురళి, ఉరవకొండ పట్టణ అధ్యక్షులు సుధాకర్, బీసీ సెల్ అధ్యక్షులు చెన్నప్ప, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పూలే విగ్రహానికి పూలమాలలు వేసిన ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట



కదిరి, మేజర్ న్యూస్ :వెనుకబడిన, అణ గారిన వర్గాల జీవి తాల్లో మార్పులు తీసు కొచ్చిన గొప్ప మహో న్నత వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని ఎన్ డి ఏ టిడిపి, జనసేన, బీజేపీ కూటమి కదిరి ఎమ్మె ల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. పట్టణంలో మహాత్మ జ్యోతిరావు పూలే సర్కిల్ వద్ద జ్యోతి రావు పూలే 198 జయంతి వేడు కలను పురస్కరిం చుకుని కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ పూలే విగ్రహానికి పూలమా లలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లా డుతూ జాతికి ఆదర్శం గా నిలబడిన మహనీ యుడు మహాత్మ జ్యోతిరావు పూలేనని విద్యా అనే ఆయుధం తోనే అనగారిన వర్గా ల జీవితాలలో మెరు గులు నింపారన్నారు. పూలే సతీమణి కస్తూరి భాయి పూలే వెనుక బడిన, అణగారిన వర్గాల మహిళలకు విద్యను అందించి వారి జీవితాల్లో మార్పులు తీసుకొచ్చిందన్నారు. భావితరాలు పూలే ఆశయాలను కొనసా గించాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేశారు. అణగారిన వర్గాల భవిష్యత్ ఆలోచనతో ముందుకు వెళ్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# బాలయ్య సైకిల్ రావాలి రోడ్‌షోను జయప్రదం చేయండి

నల్లచెరువు, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ వ్యవ స్థాపకులు స్వర్గీ య నందమూరి తారక రామారావు కుమా రుడు, హిందూపురం శాసన సభ్యులు ప్రస్తు త అభ్యర్థి నందమూరి బాలకృష్ణ ఈ నెల 13 న కదిరిలో పర్యటిం చునున్నారని మండల కన్వీనర్ రాజశేఖర్ తెలిపారు. కదిరి పట్టణంలోని జీవిమాని కూడలి నందు ఎమ్మెల్యే బాలకృష్ణ చేపట్టనున్న సైకిల్ రావాలి రోడ్ షో ను జయప్రదం చేయాలని వారు పిలుపుని చ్చారు. కదిరి ఎంఎల్ఏ అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ అదేశాలు మేరకు ప్రజా ప్రతిని ధులు, పార్టీ శ్రేణులు, కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కన్వీనర్ రాజశేఖర్ కోరారు.



# వైసీపీ జిల్లా కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** మహాత్మా జ్యోతిరావు పూలే గొప్ప సామాజిక విప్లవకారుడు అని అనంతపురం వైయస్సార్ సీపీ పార్లమెంట్ అభ్యర్థి మాలగుండ్ల శంకర్ నారాయణ తెలియజేశారు. నగరంలోని వైయస్సార్ సీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో గురు వారం అనంతపురం వైయస్సార్ సీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు పైలా నరసింహయ్య ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 198 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే" చిత్రపటానికి పూలమాల వేసి వైసీపీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ,ఎడీసీసీ బ్యాంక్ ఛైర్మెన్ లిఖిత,ఎడీసీసీ బ్యాంక్ మాజీ ఛైర్మెన్ పామిడి వీరాంజనేయులు,డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య,అగ్రి అడ్వైజర్ బోర్డ్ ఛైర్మెన్ వెన్నపూస రామచంద్రారెడ్డి, వైసీపీ రిజినల్ కో ఆర్డినేటర్ రాగే పరుశురాం,బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు సీపీ వీరన్న వైయస్సార్ సీపి ముఖ్య నాయకులు,అనుబంధసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి శంకర్ నారాయణ



మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల అభ్యున్నతికై అవిశ్రాంతంగా కృషి చేసిన మహనీయులు, ప్రముఖ సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని వారు తెలిపారు. నవభారత నిర్మాణానికి, అసమానతలు, వివక్ష రహితమైన సమాజానికి నాంది పలికిన మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప తొలి సామాజిక విప్లవకారుడని అన్నారు. ఓ రకంగా చెప్పాలంటే తను అనుభవించిన కష్టాలు,సామాజిక అవమానాలు ఇతరులు పడకూడదన్న భావనతో సంస్కరణలకు శ్రీకారం చుట్టిని మహామనిషి ఆయన అని తెలియజేశారు.

# సమసమాజ స్థాపన ఆద్యుడు జ్యోతిరావు పూలే

**– టిడిపి నియోజక వర్గ సమన్వయ కర్త గుండుమల తిప్పేస్వామి**

మడకశిర మేజర్ న్యూస్ : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన దీనజన బాంధవుడు, సమసమాజ స్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన మహానీ యుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని టిడిపి నియోజక వర్గ సమన్వయకర్త గుండుమల తిప్పేస్వామి అభివ ర్ణించారు. మహాత్మ జ్యో తిరావు పూలే 197వ జయం తిని పురస్కరించుకొని గురు వారం పట్టణం లోని బస్టాండ్ ఆవరణంలో పూలే విగ్రహా నికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గుండుమల మాట్లాడుతూ సమాజంలో అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన మహనీయుడు పూలే పేర్కొ న్నారు. జ్యోతిరావు పూలేతో పాటు అయన భార్య సావిత్రి బాయి పూలే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శ కు రాలని, అధే విధంగా మహిళల అభ్యున్నతి కోసం పాటుబడిన మహోన్నత దంపతులని కొనియాడారు. అంతేకాకుండా వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించడమే కాకుండా, భారతదేశ బాలికల కోసం ఒక



పాఠశాల ప్రారంభించిన వ్యక్తిగా చరిత్రకెక్కాడని అన్నారు. విద్య అందరికి సమానంగా అందాలని విద్య యొక్క విశ్వకరణను సమర్థించిన మొదటి సంస్కర్త అతనేనని ఆయన సేవలను కొనియాడారు. ఈ జయంతి వేడుకల్లో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి పట్టణ, మండల కన్వీనర్లు, ప్రధాన కార్యద ర్శులు, కౌన్సిలర్లు, సర్పం చులు, క్లస్టర్ ,యూనిట్, భూత్ ఇన్చార్జిలు, టిడిపి సీనియర్ నాయకులు, టిడిపిఅనుబంధ సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

# ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు

**– అల్లా దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలి : జెసి ప్రభాకర్ రెడ్డి, జెసి అస్మిత్ రెడ్డి**





తాడిపత్రి మేజర్ న్యూస్:ముస్లింలకు పవిత్రమైన రంజాన్‌పండుగ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి, జేసీ అస్మిత్ రెడ్డి జెసి నివాసంలో గురువారం ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు(ఈద్ ముబారక్) తెలిపారు. అల్లాహ్ దీవెనలతో సకల శుభలతో ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని పేర్కొన్నారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ముస్లింలంతా నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షతో నిష్ఠగా అల్లాహ్ ను ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం కొనసాగిస్తారని ఆయన అన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి జెసి అస్మిత రెడ్డి మాట్లాడుతూ అల్లాహ్ రక్షణ, కరుణ పొందాలనే లక్ష్యంతో రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తూ, బీద, ధనిక అన్న తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ ఉన్నదానిలో ఎంతోకొంత దానధర్మాలు చేస్తూ సేవా దృక్పథానికి, సహనానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకుంటారఅన్నారు.

# తనకల్లు మండలంలో టిడిపిలోకి వలసలు

**– ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట సమక్షంలో పార్టీలోకి చేరిక**

కదిరి, మేజర్ న్యూస్ : కదిరి నియోజకవర్గం లో వైసీపీ నుండి టిడిపిలోకి వలసల పరంపర కొనసాగు తున్నాయి. గురువారం తనకల్లు మండలం లోని తవళం పంచా యతీలోని రాగినేపల్లి, మార్పురి వాండ్లపల్లి గ్రామాలకు చెందిన 30 వైసీపీ పార్టీకి చెందిన కుటుంబాలు టిడిపి లోకి చేరారు. పార్టీలో చేరిన వారందరికీ ఎన్డీఏ కూటమి కదిరి అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ పార్టీ కండువా కప్పి సాద రంగా ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారిలో రెడ్డప్ప రెడ్డి, సోమ శేఖర్ ,హేమంత్ రెడ్డి, ఆ దెప్ప, రమణప్ప, మారుతి, ధన కుమార్, శంకర, నవీన్, శంకర, వెంకటేష్, రవీంద్ర, చలపతి, కిరణ్ కుమార్, రామాంజనేయులు, శివకుమార్, రమణప్ప, నరసింహులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో తనకల్లు తెలుగుదేశం పార్టీ కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



# బటన్ రెడ్డికి వ్యతిరేకంగా బటన్ నొక్కడానికి ప్రజలు సిద్ధం

**– హిందూపురం పార్లమెంటు అభ్యర్థి బికె పార్థసారథి, పెనుకొండ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి సవితమ్మ**

గోరంట్ల, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అయిన బటన్ రెడ్డికి వ్యతిరేకంగా బటన్ నొక్కడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని తెలుగుదేశం పార్టీ హిందూపురం పార్లమెంటు అభ్యర్థి, బికె పార్థసారథి, పెనుకొండ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి సవితమ్మలు అన్నారు. గురువారం వారు కసిరెడ్డిపల్లి, తిప్పరాసుపల్లి, ఆంజనేయస్వామి కాలనీ, చౌడేశ్వరి కాలనీ, సింగిరెడ్డిపల్లిలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారికి గ్రామాలతో పాటు పలు కాలనీలో గజమాలతో అపూర్వ స్వాగతాన్ని పలికారు. అనంతరం వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో అభివృద్ధిని గాలికి వదిలేసి అరాచక పాలన సాగిస్తున్న బటన్ ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా బటన్ నొక్కడానికి ఈ రాష్ట్ర ప్రజలు, మేము సిద్ధం అని హెచ్చరికలు జారీ చేయడం జరిగిందని, సంపదలు సృష్టించలేని చేతకాని ముఖ్యమంత్రి రూ.13లక్షలకోట్లు అప్పులు చేసి ఈ రాష్ట్ర ప్రజలపైన ప్రతి ఒక్కరిపైన రూ.4లక్షల అప్పును మోపారని, ప్రజలు సమర్థుడైన చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రిని చేయాలని వారు కోరారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు చేనేత కార్మికులకు పట్టు రాయితీ కింద రూ.2వేలు 500యూనిట్లు విద్యుత్‌ను అందజేసే వారమని, నేడు ఈ ముఖ్యమంత్రి వాటిని రద్దు చేసి చేనేతల ఆత్మహత్యలకు కారణమయ్యారని, లోకేశ్ పాదయాత్రలో ఈ సమస్యలను గుర్తించి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ పథకాలను పునరుద్దరించి



చేనేతలను ఆదుకుంటామన్నారన్నారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దేవ నరసింహప్ప, మండల కన్వీనర్ సోమశేఖర్, ప్రధాన కార్యదర్శి అశ్వర్థరెడ్డి, వెంకటేశ్వరరావు, మాజీ ఎంపిపి విద్యా ధరణి, మాజీ ఎంపిటిసి యువ శేఖర్, మాజీ సర్పంచులు నిమ్మల చంద్రశేఖర్, నరేశ్, నిడుమామిడి, తిరుమాల్, సుధాకర్ రెడ్డి, బాలకృష్ణ నాయుడు, మాజీ సింగల్ విండో అధ్యక్షులు ఉత్తమ్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు రఘునాథ్‌రెడ్డి, బొబ్బిలిరామ్మోహన్, లక్ష్మిపతి, వేణుగోపాల్, నరసారాం, ప్రభాకర్, కన్నారెడ్డి, నాగభూషణం, సోమశేఖర్, వృషభదేవుడు, చాంద్‌బాషాతో పాటు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముస్లింలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు

**– పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ**



పెనుకొండ, మేజర్ న్యూస్ : పెనుకొండ నియోజకవర్గం పెనుకొండ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న హెచ్‌పి పెట్రోల్ బంకు వద్ద గోరంట్ల మండ ల కేంద్రంలోని స్టేట్‌బ్యాంక్ పక్కన ఉన్న మసీదు వద్ద పవిత్ర రంజాన్ మాంసం పురస్కరించుకుని ముస్లింలకు పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ వెంకటేశ్వరరావు స్వీట్ పంపిణీ చేసి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సవితమ్మ మాట్లాడుతూ అల్లా దీవెనలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా సర్వ మానవ సమానత్వానికి, కరుణకు, దాతృత్వానికి రంజాన్ పండగ ప్రతీక అని దివ్య ఖురాన్ అవతరించిన పవిత్ర మాసంలో ఎంతో క్రమశిక్షణ, ఐకమత్యంతో పేదలకు సాయం చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించడం ఈ పండుగ ప్రత్యేకత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులను పరామర్శించిన బికే పార్థసారథి



గోరంట్ల, మేజర్ న్యూస్ : ఇటీవల వైకాపా దాడిలో గాయపడ్డ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను హిందూపురం పార్లమెంటు తేదేపా అభ్యర్థి బికే పార్థసారథి పరామర్శించారు. రెండురోజుల క్రితం మండల పరిధిలోని గౌనివారిపల్లిలో వాలంటీర్ హరికృష్ణ దాడిలో తెలుగుదేశం పార్టీకి చెందిన లక్ష్మినరసప్ప, అతని సతీమణి నాగమణిలు గాయపడడం జరిగింది. గాయపడ్డ వీరిని మెరుగైన చికిత్స కోసం హిందూపురం హస్పిటల్లో చికిత్స పోందుతుండగా బికే పార్థసారథి వారిని పరామర్శించి, దాడికి జరిగిన పూర్వాపరాలను బాదితుల నుండి అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్యకర్తలపై ఎవరైనా దాడి చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కొవాల్సి వస్తుందని, కేసు నమోదు చేసిన విషయాలపై కూడా ఆరా తీయడం జరిగింది. ఆయన వెంట కార్యకర్శి దేవా నరసింహప్ప, ప్రధాన కార్యదర్శి అశ్వర్థరెడ్డి, నీలకంఠారెడ్డి, విక్రమ్, నాగభూషణం, తదితరులు పాల్గోన్నారు.

# అమ్మవారికి ప్రత్యేక పూజలు



సోమందేపల్లి, మేజర్ న్యూస్ : సోమందేపల్లి మండల కేంద్రంలోని చౌడేశ్వరీ అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపి అభిషేకం చేశారు. పూజారులు గురువారం రాత్రి పంచమ జ్యోతులు ఉండనున్నాయి. ఈ సందర్భంగ దేవాలయ కమిటి అధ్యక్షులు డిసి ఈశ్వరయ్య, రత్నమ్మలు అమ్మ వారికి ప్రత్యేక పూజలు, హోమాలు చేయించారు. అనంతరం అమ్మవారికి వెండి కత్తి బహుకరించారు. ఈ పూజలలో సోమందేపల్లి మండల తహశీల్దార్ అంజనాదేవి హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.

# ఘనంగా రంజాన్ వేడుక



రొద్దం, మేజర్ న్యూస్ : నెల రోజులపాటు కఠోర ఉపవాస దీక్ష కొనసాగిం చిన ముస్లింలు రంజాన్ వేడుకను గురువారం ఘనంగా జరుపుకున్నారు. ముస్లింలు ఉదయాన్నే కొత్త దుస్తులు ధరించి మసీదుల వద్దకు చేరుకున్నారు. మండల కేంద్రంలోని జామి యా, అల్ ఖాలక్ మసీదుల ముత్తు వల్లి నూరుల్లా, కలిముల్లా ఆధ్వర్యంలో ప్రదర్శనగా వెళ్లి ఈద్గా కట్ట వద్దకు చేరుకున్నారు. వివిధ గ్రామాల ముస్లింలు ఈద్గా వద్దకు తరలివచ్చారు. అహ్మద్ ఖాస్మి మౌలానా రంజాన్ ప్రాముఖ్యతను తెలియజేశారు. అనంతరం భక్తిశ్రద్ధలతో ఈద్-ఉల్-ఫితర్ నమాజును కొనసాగించారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. పేదలకు దానధర్మాలు చేశారు.వారి వారి సన్నిహితులను విందుకు ఆహ్వానించుకున్నారు. ఎస్సై వలి భాష బందోబస్తు ఏర్పాటు చేశారు.

# దుద్దుకుంట కిషన్ రెడ్డి ఎన్నికల ప్రచారం..

అమడగూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని జెకె పల్లి పంచాయతీ పరిధిలోని కందుకూరు పల్లి, తన కంటి వారి పల్లి, హరిపురం గ్రామాలలో పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తనయుడు దుద్దుకుంట కిషన్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. తొలత కిషన్ రెడ్డి ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన నవరత్నాలు, సంక్షేమ పథకాలపై ఆయా గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి పథకాలపై ప్రజలకు వివరించారు. ఈ సం దర్భం గా దుద్దుకుంట కిషన్ రెడ్డి మాట్లాడుతూ పుట్టపర్తి నియోజకవర్గం లో కుల మతాలకు, పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పనిచేశారని గుర్తు చేశారు. పుట్టపర్తి నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ పథకాలు అందజేయడంలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి గట్టిగా కృషి చేశారన్నారు. సంక్షేమ పథకంలో కాకుండా నియోజకవర్గంలో ప్రతి మారుమూల గ్రామా నికి కోట్లాది రూపా యలు వెచ్చించి సిసి రోడ్ల తో పాటు, తారు రోడ్లు మంజూరు చేసి పూర్తిచేసిన ఘనత కూడా దుద్దుకుంట శ్రీధర్ రెడ్డికే దక్కుతుం. దన్నారు. మరో మరో ఎమ్మెల్యేగా గెలిపిం చాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గజ్జలప్రసాద్ రెడ్డి, జడ్పిటిసి శివశంకర్ రెడ్డి, వైయస్‌ఆర్సీపీ మండల కన్వీనర్ సూర్యనారాయణ రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ జయప్ప, , మండల బూత్ కమిటీ కన్వీనర్ రంగారెడ్డి, బూత్ కమిటీ కో కన్వీ



నర్ లచ్చి, రాష్ట్ర బత్రాజుల సంఘం డైరెక్టర్ మధుసూదన్ రాజు, సర్పంచులు ప్రకాష్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి, ఆదినారాయణ, ఎంపీ టీసీలు సురేందర్ రెడ్డి, నాగరాజు, శ్రీరాములు, పెద్దపయ్య, సింగల్ విండో అధ్యక్షులు సూర్య నారాయణ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, వైఎస్‌ఆర్సిపి నాయకులు నక్కలు చిన్నప్ప, రమేష్, పొగాకు భాష, చౌడప్ప, గంగులప్ప, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

# యువత ఓటు హక్కును ఆయుధంగా మార్చుకో...

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : కురుగుంట గ్రామ పరిధిలో ఆర్ట్స్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ -2 ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ఓటర్స్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ విష్ణు ప్రియ మరియు ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపకుల సుంకర రమేష్ పాల్గొని మాట్లాడారు. ఎన్నికల కమిషన్ అనంతపురం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 18 సంవత్సరాలు నిండిన యువత ఓటు హక్కును పొందాలని దీనికోసం కురుగుంట గ్రామంలో గురువారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి అనేకమందికి ఓటర్ ఎన్రోల్ చేయించడం జరిగింది. అలాగే స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటర్ అవేర్నెస్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఓటు హక్కు వినియోగం ,ఓటును దుర్వినియోగం కాకుండా ధన వస్తు మద్యానికి అమ్ముకోకుండా ప్రతి ఒక్కరూ స్వేచ్ఛాయుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు భరత్ సాకే రాజా నెహ్రూ యువ కేంద్ర జాతీయ యువ వాలంటీర్లు జి .నందిత,కురబ దివ్యతేజ ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి శివ ,మహేంద్ర ,ధోని తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రంజాన్ వేడుకలు

అమడగూరు, మేజర్ న్యూస్: మండలంలోని అమడ గూరు, మహమ్మదా బాద్, తుమ్మల, లోకో జిపల్లి, చిన్నగానిపల్లి, కొట్టువారిపల్లి, తదితర గ్రామాల్లో గురువారం రంజాన్ వేడుకలు ఎంతో భక్తి శ్రద్ధలతో ఘనంగా రంజాన్ వేడు కలను జరుపుకు న్నారు. తొలుత ఆయా గ్రామాల్లో ఈద్గాల వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి రంజాన్ పండుగను అత్యంత వైభవంగా నిర్వహిం చారు. ఆమడగూరు లో సర్పంచ్ షబ్బీర్ ఆధ్వర్యంలో ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థన నిర్వహించిన అనం తరం ముస్లిం సోదరులు ఒకరికొకరు ఆలింగనం చేసుకొని తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. అనంతరం సర్పంచ్ షబ్బీర్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ముస్లిం సోదరులు , తదిత రులు పాల్గొన్నారు

## ముస్లింలకు టిడిపి అభ్యర్థి సునీల్ శుభాకాంక్షలు



మడకశిర మేజర్ న్యూస్ : రంజాన్ పండుగను పురస్క రించుకొని అమరాపురం మండల కేంద్రంలో గురు వారం ఈద్గా మైదానంలో ముస్లింలకు రంజాన్ శు భాకాంక్షలను టిడిపి అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్ తెలిపారు. రంజాన్ పండుగ పర్వదిననంను పురష్కరిం చుకొని ముస్లింలు ఈద్గా మైదానంలో ప్రత్యే కంగా మత పెద్దలు, ముత వల్లిలు ప్రార్థనలు నిర్వహిం చారు. రంజాన్ పండుగ నేపథ్యంలో టిడిపి అభ్యర్థి సునీల్ కుమార్ మైనారిటిలతో కూడి ప్రార్ధన స్థలానికి సందర్శించి ముస్లింలకు ఆలింగనం చేసు కొని శుభాకాంక్షలు తెలియ జేశారు.

## పుట్టపర్తిలో వైకాపాకు వార్డు కౌన్సిలర్ రాజీనామా



పుట్టపర్తి మేజర్ న్యూస్: పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డుకు చెందిన కౌన్సిలర్ లక్ష్మీపతి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. గురువారం కౌన్సిలర్ లక్ష్మీపతి విలేక రులతో మాట్లాడుతూ వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత పుట్టపర్తి మున్సిపాలిటీ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించవచ్చునని భావించి తెలుగుదేశం పార్టీ నుంచి వైకాపాలోకి వచ్చామని, గడిచిన నాలుగు సంవత్సరాలుగా మున్సిపాలిటీలో ఎలాంటి అభివృద్ధికి సహకారం లేకపోవడంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు లక్ష్మీపతి పేర్కొన్నారు. శనివారం ఉదయం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 500 మంది అనుచరులతో తెలుగుదేశం పార్టీలోకి చేరుతున్నట్టు తెలిపారు. శనివారం ఉదయం 10 గంటలకు పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని కర్ణాటక నాగేపల్లి నుంచి బుక్కపట్నం, కొత్తచెరువు, మామిళ్లకుంట క్రాస్, సత్య సాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిల మీదుగా పట్టణంలోని సత్యమ్మ దేవాలయం వరకు వేలాది ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించి, తెలుగుదేశం పార్టీలోకి చేరుతున్నట్టు లక్ష్మీపతి తెలియజేశారు. చంద్రబాబు నాయుడు వల్లే రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందని భావించి తెలుగుదేశం పార్టీలోకి వస్తున్నట్లు లక్ష్మీపతి పేర్కొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రి వద్ద అన్నదానం..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేద ప్రజలకు ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి అన్నదానం చేశారు. ట్రస్ట్ సభ్యులు మా తమ్ముడు కమలాకర్ వారి సతీమణి భాగ్యలక్ష్మి వారి కుమారుడు చిరంజీవి లక్ష్మీధర్ పుట్టిన రోజు సందర్భంగా, వారి కుటుంబ సభ్యులు సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఇవాళ దాదాపు 200 మందికి అన్నదాన చేయడము ఎంతో సంతోషంగా ఉందన్నారు. ముస్లింలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియ జేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సుబ్బారావు, ఓబుళపతి, కిష్టప్ప, రవికుమార్, లక్ష్మీనారా యణ, బాలాజీ, రాజు, ముకుంద తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల్లో టీడీపి గెలుపే మన లక్ష్యం కావాలి..

### – కార్యకర్తలకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె, హిందూపురం పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి పార్థసారథి పిలుపు



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు పని చేయాలని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి పీకే పార్థసారథి పార్టీ శ్రేణులకు సూచిం చారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన టీడీపీ సమన్వయ సమావేశంలో వారు మాట్లాడా రు. ముస్లిం మైనార్టీలకు రంజాన్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికలను ఎవరు ఆశా మాషీగా తీసుకో వద్దని పేర్కొన్నారు. ముఖ్యంగా వైసీపీ పాలన లో అన్ని వ్యవస్థలను జగన్మో హన్ రెడ్డి సర్వనాశనం చేశారని తీవ్రంగా మండ పడ్డారు. టీడీపీ వస్తేనే అన్ని వర్గాలకు మేలు చేకూ రుతుందని అన్నారు. వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రం లో విధ్వంస పాలన సాగించారని పేర్కొ న్నారు. ప్రతి ఒక్కరూ మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో హిందూ పురం పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి పార్థసారథినీ, పుట్టపర్తి నియోజకవర్గం టిడిపి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిం చేందుకు సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని వారు అభ్యర్థించారు. టీడీపీ గెలుపుకు అందరూ సమిష్టిగా పనిచేయా లని వారు పేర్కొన్నారు.

అనంతరం అమడగూరు మం డలం జౌకుల చెందిన 4వైసీపీ కుటుంబాలు, ఒడిచేరు వుకు చెంది న బాబ్ జాన్‌లు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, పార్థసారథి సమక్షంలో టీడీపీ కండువా కప్పుకొని పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ జయచంద్ర, మాజీ జెడ్పిటిసి పిట్టా ఓబుల రెడ్డి, టిడిపి నాయకులు జయన్న , మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కృష్ణమూర్తి, డాక్టర్ పొగాకు జాకీర్ , ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, పీట్ల సుధాకర్, అంజినప్ప తుమ్మల మహబూబ్ బాషా, ఆరిఫ్ ఖాన్ , నిజాంఖాన్, సర్పంచ్ శంకర్ రెడ్డి ఎంపీటీసీ శ్రీనివాసులు, మాజీ మండల ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, కొండే ఈశ్వరయ్య తెలుగు యువత అధ్యక్షుడు ఓబుల్ రెడ్డి కంచి సురేష్ గంటా శ్రీనివాసులు, నాగేంద్ర ,నాగరాజు, కుమార్ రాయల్, శ్రీని వాసులు, మీసేవ. సుధాకర్, అంజన రెడ్డి, గిరినాథ్ రెడ్డి, మస్తానమ్మ , పాలెమ్మ, ఆశాభి, భాగ్యమ్మ టిడిపి కుటుంబ సభ్యులు అభిమానులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాల దొంగ అరెస్టు

### – 30 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

### – పట్టణ సీఐ పుల్లయ్య



కదిరి, మేజర్ న్యూస్ : వివిధ ప్రాంతాలలో ద్విచక్ర వాహనాల చోరీకి పాల్పడిన దొం గను అరెస్టు చేసి అతని నుండి 30 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకు న్నట్లు గురువారం పట్ట ణ సీఐ పుల్లయ్య తెలిపారు. పట్టణ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో సిఐ పుల్లయ్య వివరాలు వెల్లడించారు. కదిరి పట్టణంతో పాటు చుట్టు పక్కల మండ లాల్లో గత నెల రోజుల నుండి వరుసగా మోటార్ సైకిల్ లు చోరీకి గురవుతు న్నడంతో పిర్యాదులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ మాధవరెడ్డి ఆదేశాల మేరకు కదిరి డి.ఎస్.పి శ్రీలత సూచన మేరకు పట్టణ సీఐ పుల్లయ్య ఆధ్వర్యంలో ఎస్సైలు పీరు నాయక్ , బలరాం బాబ్జాన్, లతో కలిసి పట్టణం రాయచోటి రోడ్డు నందు వాహ నాలు తనిఖీ చేపడు తుండగా అన్నమయ్య జిల్లా గాలివీడు మండ లం తూముకుంట గ్రామానికి చెందిన వీరారెడ్డి నెంబ ర్ ప్లేట్ లేని వాహనం రావడంతో పట్టుకొని విచారించడంతో విషయం బయట పడింది అని తెలిపారు. నిందితుడు వీరారెడ్డి మద్యం, జల సాలకు అలవాటు పడి తన వ్యక్తిగత అవ సరాల కోసం ద్విచక్ర వాహనాలు దొంగత నాలకు పాల్పడు తున్నట్లు విచారణలో వెల్లడైందన్నారు. నిందితుడి పై గతంలో అనంతపురం తాడిపత్రిలో పలు కేసులు నమోద యాయని చెప్పారు. పట్టుబడ్డ వాహనాలు కదిరి రూరల్ , గాండ్ల పెంట, రాయచోటి ప్రాంతాలలో దొంగలించబడ్డ వాహ నాలుగా గుర్తించా మన్నారు. పట్టుబడ్డ 30 వాహనాలు విలువ సుమారు రూ.15 లక్షలు ఉంటుంద న్నారు. నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలిం చినున్నట్లు తెలిపారు. కేసులో ప్రతిభ కనబరి చిన , ఎస్సైలు బల రాం, బాబ్జాన్, పీరు నాయక్, సిబ్బంది వేమ నారాయణ, శంకర్ రెడ్డి ,గోవర్ధన్, రాజప్ప, చలపతి, వెంకటేష్ నాయక్, శివ, రాజేంద్రలను డిఎస్పి, సిఐ అభినందించారు.



## పూలే ఆశయాలు ఎందరికో పునరంకితం

### – ఎన్డీఏ బిజెపి ఉమ్మడి అభ్యర్థి సత్యకుమార్ యాదవ్



**ధర్మవరం మేజర్ న్యూస్ :** మహాత్మా జ్యోతీరావు పూలే జయంతి సందర్భంగా గురువారం బీజేపీ జాతీయ కార్యదర్శి, ఎన్డీయే (బీజేపీ, టీడీపీ, జనసేన) బలపరిచిన ధర్మవరం బీజేపే అభ్యర్థి సత్యకుమార్ ధర్మవరం పోలీసు సర్కిల్ వద్ద పూలే ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సత్యకుమార్ మాట్లాడుతూ సమాజంలో అసమా నతలు తొలగించి, అణగారిన బడుగు బలహీన వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడం కోసం జ్యోతీరావ్ పూలే జీవితాంతం కృషి చేశారని అన్నారు.మహాత్మాపూలే సత్యశోధక్ అనే సంస్థను స్థాపించి సమానత్వం కోసం జీవితాంతం పరిశ్రమించారని అన్నారు. పూలే ఏ ఆశయాల కోసం జీవించారో, ఏ ప్రవచనాలు ప్రవచించారో వాటి కోసం పునరంకితం అవడమే ఆయనకు మనం ఘటించే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కామతం కాటమయ్య, భీమనేని ప్రసాద్ నాయుడు, ఓబులేసు, జింక చంద్ర, కత్తుల బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

## 12 మంది జూదరుల అరెస్ట్

అగళి మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కంబదపల్లి, హెచ్.డి. హళ్లి గ్రామాలలో బహిరంగ ప్రదేశాలలో పలువురు పేకాట ఆడుతున్నారని విశ్వాసనీయమైన సమాచారం రావడంతో బుధవారం ఎస్ఐ. వీరేష్ తన సిబ్బందితో వెళ్లి 12 మంది పేకాట ఆడుతుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఎస్ఐ వీరేష్ పేకాట ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 38,వేలు నగదును స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తామని ఎస్ ఐ. తెలిపారు. కర్ణాటక మద్యం విక్రయాలు, పేకాట, క్రికెట్ బెట్టింగ్, ఇసుక అక్రమ రవాణా, మట్కా జూదం తదితర వాటిని ఆడిన చర్యలు తీసుకుంటా మని, ప్రజలు అలాంటి వా రిపై ఎప్పటికప్పుడు పోలీసుల కు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కోరారు.



# చంద్రబాబు వైఖరిని ప్రజల్లో ఎండగడతాం..

**- వైసిపి రెండోసారి అధికారంలోకి రావడం ఖాయం - ఎన్నికల ప్రచారంలో బి.ఎస్ మక్బూల్**

**- ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్ గ్రామాల వాసులు ఘన స్వాగతం**



**తలుపుల, మేజర్ న్యూస్ :** కేవలం గౌరవ వేతనం తీసుకుంటూ నిస్వా ర్థంగా సేవలు అంది స్తున్న వాలంటీర్లను ఇంట్లో మగవాళ్లు లేనప్పుడు తలుపులు కొడుతున్నారని, నిందలు మోపిన చంద్రబాబు నాయుడు ద్వందవైఖరిని చూసి ఊసరవెల్లి సైతం సిగ్గుపడుతుందని కదిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బి ఎస్ మక్బుల్ అహ్మద్ విమ ర్శించారు. దేశ వ్యాప్తంగా గుర్తింపు పొందిన వాలంటీర్ల వ్యవస్థను, వాలంటీర్లను గతంలో నానా దుర్భాషలాడిన చంద్రబాబు నాయుడు వారి విషయంలో మరో సారి యూటర్న్ తీసు కున్నందుకు సంతో షమే అని, మళ్ళీ వారిపైన అంత ప్రేమ ఒలకబోయడానికి కారణం మాత్రం గడిచిన వారం రోజులలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిదారుల తోపాటు పింఛన్ అందుకుం టున్న అవ్వా తాతలు సైతం టిడిపి నాయ కులపై చేస్తున్న విమ ర్శలకు భయపడడం ప్రధాన కారణమని తెలిపారు. గురువారం మండలం పరిధిలోని రాజనాలపల్లి, దళిత వాడ, ఎనుముల దొడ్డి పల్లి, అగ్రహారం పల్లి, జ్యోతి వాండ్లపల్లి, జ్యోతి వాండ్లపల్లి తండా గ్రామాలలో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచా రంలో ఆయన పాల్గొన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్ అహ్మద్ మాట్లాడుతూ నాడు వాలంటీర్లను గోనె సంచులు మోసే వారని, ఆడవారిని వేధిస్తున్న రేపిస్టులని ఆరోపణలు చేసిన చంద్రబాబు నేడు అధికారంలోకి వస్తే వాలంటీర్లను కొనసా గిస్తామని చెప్పడమే కాకుండా వారికి వేతనం పెంచుతానని దొంగ హామీలు ఇస్తు న్నాడని విమర్శించారు. ప్రతినెల 1వ తేదీన ఉదయం 6 గంటలకే పింఛన్ అందించే వాలంటీర్ల సేవలు అవ్వా,తాత లకు అందకుండా చేసి పింఛన్ చేశారని మండిపడ్డారు. ఒంటరి మహిళలు, వితంతువుల వివరాలు సేకరించి సంఘవిద్రోహ శక్తులకు సమాచారం అందిస్తున్నారని, పవన్ కళ్యాణ్ చేసిన దుర్మార్గపు వ్యాఖ్యలను తప్పు పట్టారు.

సీఎం జగనన్న మానస పుత్రిక అయిన వాలంటరీ వ్యవస్థ కరోనా సమయంలో దేశానికే ఆదర్శంగా నిలిచింది. అటువంటి వాలం టీర్లపై నిందలు మోపి నేడు వారి ఓట్ల కోసం దిగజారి మాట్లాడుతున్నందుకు సిగ్గు అనిపిం చడం లేదా ఎద్దేవా చేశారు. ఎన్నికలలో గెలవడానికి ఎన్ని అడ్డదారులైన తొక్కే మీరు, మీ కూటమి సభ్యుల ద్వంద వైఖరిని ఎండగట్ట డంతోపాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని రెండవసారి చేపట్టడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీఈసీ సభ్యుల పూల శ్రీనివాసరెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తల హరిప్రసాద్, మాజీ జడ్పిటిసి కుల శేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు కులశేఖర్ రెడ్డి, వివేకానంద రెడ్డి, కుర్లి శివారెడ్డి, అగ్రహారం రాజారెడ్డి, సర్పంచ్ సుగుణమ్మ, ఎంపీటీసీ లోకనాథ్ రెడ్డి, వైఎస్ ఆర్సిపి నాయకులు సుబ్బారెడ్డి, బొట్టు వెంకటరమణ, అశోక్, హరి, స్థానిక నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# కింది స్థాయి నుంచి వచ్చా.. ప్రజల కష్ట సుఖాలేంటో బాగా తెలుసు

**- తనను నమ్మి గెలిపిస్తే ధర్మవరం రూపురేఖలు మారుస్తా..**

**- మార్నింగ్ వాక్ మాటున కబ్జాలు దౌర్జన్యాలను భూస్థాపితం చేస్తా..**

**- ఆత్మీయ సమావేశంలో ధర్మవరం బిజెపి అసెంబ్లీ అభ్యర్థి పిలుపు..**




**ధర్మవరం మేజర్ న్యూస్:** కింది స్థాయి నుంచి వచ్చా ప్రజల కష్టసుఖాలు ఏమిటో బాగా ఎరిగిన వాడిని మీ మీ కష్టాలు తొలగిపోవాలంటే ఎన్డీఏ కూటమిని గెలిపించాలని ఆ కూటమి ధర్మవరం అసెంబ్లీ అభ్యర్థి సత్యకుమార్ యాదవ్ నియోజకవర్గం ఓటర్లకు పిలుపునిచ్చారు. గురువారం ధర్మవరం మార్కెట్ యార్డ్ వద్ద గల సిబిఎన్ కళ్యాణం పంటప మునందు ధర్మవరం పట్టణ మండలానికి చెందిన టిడిపి బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలతో పాటు ప్రజలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యకుమార్ మాట్లాడుతూ తన పేరులోని సత్యం ఉందని ధర్మవరంలో ధర్మ ఉందన్నారు. ఈ రెండు కలగలిపితే ధర్మవారానికి సత్యం ధర్మం రెండు మిలితమై నియోజకవర్గాన్ని అసత్యం అధర్మాన్ని పాతిపెట్టి ధర్మం సత్యాన్ని నియోజకవర్గంలో పాతుకు పోయేలా తీసుకొస్తామన్నారు. తనకు ఒకసారి అవకాశం ఇచ్చి అసెంబ్లీకి పంపిస్తే ధర్మవరాన్ని రాష్ట్రంలోనే అగ్ర భాగాన నిలిపే బాధ్యతను తాను తీసుకుంటానన్నారు. మే 13 తారీకున అభివృద్ధి సంక్షేమాన్ని కాంచించే ఎన్ డి ఏ కూటమిలోని బిజెపి టిడిపి జనసేన అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో రాష్ట్రవ్యాప్తంగా గెలిపించడానికి ప్రజలు ఓటర్లు ఎదురు చూస్తుండడం రాజకీయ మార్పుకు ఇదొక నాంది అన్నారు. జూన్ 4న జరిగే కౌంటింగ్ లో ఎన్డి ఏ సునామీలో ఫ్యాన్ కొట్టుకుపోవడం ఖాయమన్నారు. రాష్ట్రంలో అరాచక పాలనతో ప్రజలు విసుగెత్తిపోయారని అందుకే రాష్ట్రంలోని ఓటర్లంతా జగన్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పడానికి ఎదురుచూస్తున్నారన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రంలోనూ కేంద్రంలోనూ రావడం తధ్యమన్నారు. ప్రభుత్వ అధికారులకు రాగానే తాను ఎమ్మెల్యేగా అరాచక వాదులను తరిమికొట్టి అరాచకవాదులను తరిమికొట్టి ప్రజలకు సుఖశాంతులను తీసుకురావడమే తమ ధ్యేయమన్నారు. వెనుకబడి వర్గానికి చెందిన తనను నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలు వెన్ను తట్టి మీ గెలుపుకు మేమున్నామంటూ ఓటర్లంతా ముందుకు రావడం తనకు ఎంతో ఆనందాన్నిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కమతం కాటమయ్య, మాజీ జడ్పీ చైర్మన్ ఓపిరెడ్డి పరిచే సుధాకర్, భీమినేని ప్రసాద్ నాయుడు, మాజీ జెడ్పిటిసి మేకల రామాంజనేయులు, మాజీ మున్సిపల్ చైర్మన్, బీరే గోపాలకృష్ణ,గోట్లూరు శ్రీనివాసులు, ఎమ్మార్పీఎస్ నాయకులు నాగేంద్ర వరదరాజులు, డాక్టర్ దలవాయి కుళ్లాయప్ప, సునంద పోతుకుంట రవి, బొట్టు కిష్ట, బిజెపి నాయకులు ఓబులేసు జింకా చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# బీసీల ద్రోహి చంద్రబాబు

**- ఫ్యాను గుర్తుకు ఓటు వేసి బీసీల పల్లకి మోసిన సీఎం జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకుందాం**

**- పల్లె పల్లెనా మంత్రి ఉషమ్మకు ఘన స్వాగతం పలుకుతున్న ప్రజలు**

**- కొలిమిపల్లి గ్రామం నుండి ఎన్నికల ప్రచారంను ప్రారంభించిన మంత్రి ఉషాశ్రీచరణ్**

గోరంట్ల, మేజర్ న్యూస్ : 2024 ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండల పరిధిలోని కొలిమిపల్లి గ్రామం నుండి ఎన్నికల ప్రచారంను రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు, మరియు పెనుకొండ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేవి ఉషాశ్రీచరణ్ ప్రారంభించారు. అనంతరం గుంటిపల్లి తాండా, గుంటిపల్లి, వానవోలు గ్రామాలలో ఉషాశ్రీచరణ్ ప్రచారం నిర్వహిస్తు ముందుకు సాగారు. ఈ సందర్భంగా పల్లె పల్లెనా ఉషమ్మకు గ్రామంలోని ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మంచి చేసిన మన జగనన్న ప్రభుత్వంను మరొక్క సారి ఆశీర్వదించండి అంటూ మీరంతా మన ఫ్యాను గుర్తుకు ఓటు వేసి అఖండమైన మెజారిటీతో మన పెనుకొండ ఎమ్మెల్యే అభ్యర్థిగా నేను మీ ఇంటి ఆడపడుచు మీ కురుబ ఉషాశ్రీచరణ్ ను అలాగే హిందూపురం ఎంపీ అభ్యర్థి సోదరి వాల్మీకి శాంతమ్మని అఖండమైన మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరుతూ స్థానిక మండల నాయకులతో మంత్రి ఉషాశ్రీచరణ్ కలిసి ఎన్నికల ప్రచారంను కొనసాగించారు.



# తనకల్లు సెబ్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డిప్యూటీ కమిషనర్

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని సేబ్ పోలీస్ స్టేషన్ ను గురువారం సబ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య, ఏఈ ఎస్ సుబ్రహ్మణ్యం లు తనిఖీ చేపట్టారు. సందర్భంగా సర్కిల్ పరిధిలోని కార్యాలయంలో రికార్డులను వారు పరిశీలించారు. ప్రస్తుతం సార్వత్రిక ఎన్నికలు కోడ్ అమలులో ఉన్నందున సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. మద్యం అక్రమ రవాణాపై కఠిన చర్యలు చేపట్టాలని, అలాగే సరిహద్దు రాష్ట్రాల నుండి మ ద్యం రాష్ట్రంలోకి తీసు కొచ్చే వారిపై కఠినంగా వ్యవహరిం చాలని ఆదేశించారు. విధులలో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు, ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చే యాలని సూచించారు. కార్యక్రమంలో సిఐ ప్రశాంత్, విజయ్ కుమార్, ఎస్సై శ్రీధర్ సిబ్బంది పాల్గొన్నారు.





### సత్య కుమార్ యాదవ్‌ని కలిసిన

## ఎమ్మార్పీఎస్ నాయకులు..

### – ఎన్నికల్లో సంపూర్ణ మద్దతుపై హామీ

ధర్మవరం మేజర్ న్యూస్... ఎమ్మార్పీఎస్ నాయకులు గురువారం ఎన్డీఏ తరపున బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న సత్య కుమార్ యాదవ్ ను కలిసి తమ సంపూర్ణ మద్దతును పలికారు.మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు రేగాటిపల్లి వరదరాజులు అశోక్ కుమార్ గంగాద్రి ఆదినారాయణ ఎం.జి ఆ దెబ్బ మరియు ఎమ్మార్పీఎస్ నాయకులునాయకులు మద్దతు పలికిన వారిలో ఉన్నారు. ముప్పై ఏళ్ల నుంచి ఎమ్మార్పీఎస్ చేస్తున్న సుదీర్ఘ పోరాటానికి పరిష్కారం త్వరలోనే చూపుతామని ప్రధాని శ్రీ నరేంద్రమోదీ హామీ ఇచ్చారని, ప్రధానమంత్రి ఇచ్చిన హామీ నెరవేరుస్తారని అందుకు అనుగుణంగా కమిటీ ఏర్పాటు కూడా జరిగిందని చెప్పడం జరిగిందన్నారు. దేశంలో ఎన్ డి ఏ రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే తమ అనుకున్న లక్ష్యం నెరవేరుతుందన్న పూర్తి నమ్మకంతో ఉన్నామన్నారు.

## వైసీపీకి రామ లక్ష్మణ్ రాజీనామా..

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : వైసీపీకి పుట్టపర్తి మున్సిపాలిటీలోని 7వ వార్డు కౌన్సిలర్ రాజీనామా చేశారు. గురువారం పట్టణంలోని తన కార్యాలయంలో రాజీనామా ఉత్తరాన్ని ఆ పార్టీకి పంపిస్తున్నట్లు ఆయన తెలిపారు. కవలలు అయిన రామ లక్ష్మణ్ లకు పట్టణంలో మంచి పట్టు ఉంది. ముఖ్యంగా యువతలో వారంటే అభిమానం ఉంది. నియోజకవర్గంలో కూడా వారికి మంచి గుర్తింపు ఉంది. వీరు ఈ నెల 13న పల్లె రఘునాథ్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరనున్నారు. ఈ సందర్భంగా 7వ వార్డ్ కౌన్సిలర్ లక్ష్మణరావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఈ ఐదేళ్లలో పుట్టపర్తికి చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేసిందన్నారు. తాను స్వయంగా సమస్యల పట్ల ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకపోయిందన్నారు. పుట్టపర్తి అభివృద్ధిని కాంక్షించే ఆనాడు తాము టిడిపి నుంచి వైసీపీలో చేరామన్నారు. సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైనందునే మనస్థాపం చెంది వైసిపి సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నామన్నారు. రాష్ట్ర అభివృద్ధితో పాటు పుట్టపర్తి అభివృద్ధి టిడిపితోనే సాధ్యమని తిరిగి తమ మాతృ సంస్థ లాంటి టిడిపిలో ఈ నెల 13న వేలాదిమంది అనుచరులతో టిడిపిలో చేరుతున్నామన్నారు. ఆరోజు భారీగా బైక్ ర్యాలీ ఆటోల ర్యాలీతో మూడు మండలాల్లో ప్రదర్శిస్తామన్నారు. అనంతరం హనుమాన్ సర్కిల్ లో బహిరంగ సభ లో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరుతామన్నారు. తమ అభిమానులు, అనుచరులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

### మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు

రామ లక్ష్మణ్ లు టిడిపిలో చేరుతారని ప్రకటన విడుదల కావడంతో మాజీ ఎమ్మెల్సీ నియోజకవర్గం టిడిపి పరిశీలకులు బచ్చలి పుల్లయ్య, ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ తో పాటు పలువురు నాయకులు లక్ష్మణరావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. వారు పార్టీలోకి రావడాన్ని స్వాగతించారు.

## మళ్లీ వైసీపీనే గెలుస్తుంది..

### – మడకశిర నియోజకవర్గ పరిశీలకులు పోకుల అశోక్ కుమార్



అగళి మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ లో మళ్లీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 124 సీట్లతో రెండోసారి అధికారంలోకి వస్తుందని ఇంటలిజెన్స్ బ్యూరో సంస్థ వెల్లడించిందని మడకశిర నియోజకవర్గ పరిశీలకులు పోకుల అశోక్‌కుమార్ పేర్కొన్నారు. అగళి వైయస్సార్ పార్టీ కార్యాలయంలో గురువారం వైఎస్ఆర్ పార్టీ మహిళా కార్యకర్తలతో సమావేశమై ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా పోకుల అశోక్ కుమార్ మాట్లాడుతూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు మడకశిర నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల ఇన్చార్జిగా రొళ్ల జడ్పిటిసి అనంతరాజును వైఎస్ఆర్సిపి సత్యసాయి జిల్లా అధ్యక్షుడు నవీన్ నిశ్చల్ ప్రకటించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల ఇన్చార్జ్ అనంతరాజుకు పూలమాలలు వేసి దృశ్యాలువా కప్పి నాయకులు ఘనంగా సన్మానించారు. అనంతరం పోకుల అశోక్ కుమార్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో అగళి మండలం నుంచి 1800 ఓట్లు వైయస్ఆర్సీపీ పార్టీకి మెజార్టీ వచ్చిందని ఏమీ ఇవ్వనప్పుడే అంత మెజార్టీ వచ్చిందని ఇప్పుడు అన్ని సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయని ఈసారి అంతకన్నా రెట్టింపు మెజార్టీ తీసుకురావాలని మహిళా కార్యకర్తలకు, మండల నాయకులకు ప్రజా ప్రతినిధుల కు ఆయన సూచించారు. 15 మంది మహిళా కార్యకర్తలకు ఒక ఆర్గనైజర్‌తో టీం ఏర్పాటు చేసి 15 రోజులు ప్రతి ఇంటింటికి ప్రచారం చేయాలని, మహిళా కార్యకర్తలు బాగా కష్టపడి పనిచేసే అధికారంలోకి రాగానే వారికి ప్రత్యేక గుర్తింపుని ఇస్తామని పార్టీ కోసం పని చేసిన వారికి రాజకీయ పదవులతో పాటు వారి కుటుంబాన్ని పార్టీ ఆర్థికంగా ఆదుకోవడం జరుగుతుందని పోకుల అశోక్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్, సత్య సాయి జిల్లా వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు నవీన్ నిశ్చల్, మడకశిర నియోజకవర్గ పరిశీలకులు పోకుల అశోక్ కుమార్,ఎలక్షన్ పరిశీలకులు మల్లు ప్రసాద్ రెడ్డి, మాజీ మంత్రి హెచ్.బి. నరసే గౌడ్, మడకశిర నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల ఇన్చార్జ్ జెడ్పిటిసి సభ్యుడు అనంతరాజు, రవి శేఖర్ రెడ్డి, అడ్వకేట్ అశ్వర్థ నారాయణ, జిబి శివకుమార్, రంగే గౌడ్, రాష్ట్రవకలిగ కార్పొరేషన్ చైర్మన్ నళిని, ఒక్కలిగ కార్పొరేషన్ డైరెక్టర్ నేత్రావతి, సర్పంచులు రంగప్ప, హనుమంతరాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## గోనుగుంట్ల విజయంతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం

### – ఆయనతోనే ప్రజలకు, కార్యకర్తలకు ధైర్యం.. భరోసా

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ధర్మవరం నియోజక వర్గ పరిధిలో తన వెంట ఉన్న కార్యకర్తలు ప్రజలకు మనోస్థైర్యం, భరోసా, నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమం భవిష్యత్తులోనూ పొం దాలన్నా మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ విజయం ఎంతో అవసరమని, రానున్న శాసనసభ ఎన్నిక బరిలో ప్రజాభిప్రాయం మేరకు విజయం సాధించడానికి తమ వంతు సాయం అందిస్తామని ముదిగుబ్బ మండల గోనుగుంట్ల వర్గీయులు గురువారం స్థానిక పార్టీ కార్యా లయ ఆవరణలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన లో ముక్తకం ఠంతో నినదించారు. గత 10 సంవత్సరాల గోనుగుంట్ల రాజకీయ ప్రస్థానంలో ప్రజా సంక్షే మం, అభివృద్ధి, నిర్భా గ్యులు, అభాగ్యులు బాధితులకు అన్ని వేళలా అండగా నిలుస్తూ వారి కష్టసు ఖాలలో ఆత్మీయునిగా నిలచినా గోనుగుంట్ల మారిన ప్రస్తుత రాజకీయ సమీకర ణలో ఎన్నికల బరిలో తప్పనిసరిగా నిలవా లని వారు కోరారు. స్వప్రయోజనాలు, స్వార్థ రాజకీయాలకు అనుగుణంగా నాయ కులు ప్రవర్తిస్తున్న ప్రస్తుత తరుణంలో సమాజ అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా రాజకీయాలు చేసి అసలైన రాజకీయ నేత ప్రజాప్రతినిధిగా గుర్తిం పు పొందిన గోను గుంట్ల తన లక్ష్యసాధన కోసం తప్పని సరిగా ఎన్నికల బరిలో నిలవాలని ప్రజలలో తనకున్న ఆదరణ సమాజానికి చాటే సమయం ఇదే అని అన్నారు. దోపిడీలు దౌర్జన్యాలకు అవినీతి అక్రమాలకు అడ్డుగా నిలుస్తూ విలువలతో కూడిన రాజకీయాలు చేసే నిజాయితీ పరుడైన గోనుగుంట్ల సూర్యనారాయణకు ప్రజలలో పెద్ద ఎత్తున ఆదరణ అభిమానం ఉందని తాము చేపట్టి న ప్రజాభిప్రాయ సేకర ణలో సైతం వెలువ డిందని వారు తెలి పారు. నియోజకవ ర్గంలో అన్ని రకాల సమస్యల పరిష్కారం చూపగల వ్యక్తి, వివా దాలకు దూరంగా ప్రజా సంక్షేమం చేయంగా రాజకీయాలు నడిపే వ్యక్తిగా గుర్తింపు పొంది న గోనుగుంట్ల విజ యం కోసం తాము కృషి చేస్తామన్నారు. ఎన్నికల బరిలో నిలచి తన విజయంతో ప్రత్యుత్తి వర్గాలకు తగు గుణపాఠం నేర్పే లా ఐక్యంతో అధిక మెజారిటీతో శాసన సభకు పంపిస్తామ న్నారు. ఉన్నఫలంగా ఊడిపడ్డ నాయకుల పల్లకి మోయలేమని, శాశ్వత రాజకీయాలు చేసే వ్యక్తికి అన్నివేళలా ఉంటామని ఈ సంద ర్భంగా వారన్నారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి, ప్రశాంత వాతావరణం, దోపి డీలు దౌర్జన్యాలు లేని సమాజం కోసం గోను గుంట్ల విజయం ఎంతో అవసరమని వారు తెలిపారు. ఈ కార్య క్రమంలో నారాయ ణస్వామి, దేవేంద్ర, పరమేష్, జయకృష్ణ, బాల భాస్కర్, లక్ష్మీ నారాయణ, రెడ్డప్ప, సురేష్ రెడ్డి, లేపాక్షి రఘురాం సుధీర్ పలు గ్రామాలకు చెందిన గోనుగుంట్ల అభి మానులు, నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# టిడిపి మోస మాటలు నమ్మి మోసపోకండి..

### – మాటమీద నిలబడే జగన్ కు అండగా నిలవండి

### – జిల్లా వైకాపా అధ్యక్షుడు నవీన్ నిశ్చల్

మడకశిర మేజర్ న్యూస్ : టిడిపి మోసపూరిత మాటలను నమ్మేమోసపోకండి అని పేర్కొంటూ ఇచ్చిన మాటకు కట్టుబడి పేద ప్రజల సంక్షేమమే పరమావధిగా భావించి నిరంతరం (.శమిస్తూ వస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే తిరిగి పట్టం కొట్టాలని జిల్లా అధ్యక్షుడు నవీన్ నిశ్చల్ పార్టీ పరిశీలకులు ప్రసాద్ రెడ్డి పోకల అశోక్ కుమార్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో వారు సంయుక్తంగా మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలసికట్టుగా కృషి చేసి మరోసారి వైస్సార్సీపీ జెండాను నియోజకవర్గంలో ఎగరవేద్దామని మడకశిర మున్సిపాలిటీ,రూరల్ మండలంలో మరియు అమరపురం,గుడిబండ,ఆగళి, రొళ్ళ, మండలాల్లో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్ ఎల్ ఈరలక్కప్ప,ఎంపీ అభ్యర్థి శాంతమ్మ గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ సంద ర్భంగా నాలుగు మండలా ల్లోని స్థానిక ప్రజా ప్రతిని ధులు పార్టీ శ్రేణులతో కలసి రాబోవు ఎన్నికలలో ఈరల క్కప్ప, ఎంపీ అభ్యర్థి శాంతమ్మ గెలుపుకు కృషి చేయాలని ముఖ్య నాయకు లతో సమావేశం ఏర్పాటు చేసి దిశా నిర్దేశం చేశారు. ప్రధానంగా ఎన్నికల ప్రచారం లో భాగంగా జగన్ పరిపాల నలో అందించిన సంక్షేమ పథకాలని ఇంటింటికి వెళ్లి వారికి వివరించాలని పిలుపు నిచ్చారు. టీడీపీ ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వడం,ఆ తర్వాత మర్చి పోవడం జరుగుతుందని పే ర్కొన్నారు.2019 లో అధికారంలోకి వచ్చిన జగన్ ఇచ్చిన ప్రతి హామీని నెరవే ర్చారని తెలిపారు. ప్రస్తుతం ఎన్నికలు దగ్గర పడటంతో ప్రతిపక్ష పార్టీలు ఇళ్ల వద్దకు వెళ్లి మోస మాటలు చెబు తారని, వారిని నమ్మవద్దని ప్రజలకు వివరించాలన్నారు.




ఈ ఎన్నికల్లో ఓటుతో పొత్తుల పార్టీలను ఓడించా లని ప్రజలకు,కార్యకర్తలకు పిలుపిచ్చారు. సంక్షేమ పథకాల అమలు, పల్లె పల్లెలో అభివృద్ధితో ప్రజల వద్దకు వెళ్లి ఓటు అడిగే హక్కు వైఎస్సార్సీపీకి మాత్ర మే ఉందని ధీమా వ్యక్తంచే శారు. ఇటువంటి తరుణంలో

అన్ని వర్గాల ప్రజల సంక్షేమా నికి విశేషంగా కృషి చేస్తున్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డి "ఫ్యాన్" గుర్తుకు ఓటు వేసి మళ్లీ గెలిపించుకుందామని హితవుకోరారు. సమావేశంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవి శేఖర్ రెడ్డి, మాజీ మంత్రి నర్సేగౌడ్, రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ నళిని రంగేగౌడ్,రాష్ట్ర కార్య దర్శి గోవర్ధన్ రెడ్డి, కాంతరాజు మాజీ జెడ్పిటిసి శివకుమార్ సర్పంచ్ వాగేష్, జడ్పిటిసిలు మూర్తి అనంతరాజు, మాజీ కన్వీనర్ హనుమంతరావు, కన్వీనర్లు తదితర పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిస్తాం

### – ఎమ్మార్పీఎస్ ,ఎంఎస్పీ నాయకులు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం తన జీవితాన్ని దార పోసిన గొప్ప దార్శనికు డు, సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలె 197 వ జయంతి సందర్భంగా గురువారం నగరంలోని జడ్పీ ఆవరణంలోని ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు సామ్రాట్ మధు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలె సమాజానికి, బడుగు బలహీన వర్గాలకు చేసిన సేవలు, కృషి ఎనలేనివన్నారు. ప్రతి ఒక్కరు అయన అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.అయన చేసినకృషి ఫలితంగా ఈ రోజు బడుగు బలహీన వర్గాలు స్వేచ్ఛా స్వతంత్రాలతో జీవిస్తూ తమ హక్కులకు భంగం గలిగిన చోట పూలే స్ఫూర్తితో అందరు పోరాటాలు చేస్తూ హక్కులను సాధించుకొం టున్నారని తెలిపారు. అంటరా నితనం, కులానిర్ములన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వి. హెచ్.పి. యస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఓ. పెద్దన్న, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ జేసీ. శేఖర్, అనంతపురం నియోజకవర్గం ఇంచార్జ్ సూరి, జిల్లా మహిళా గౌరవాద్యక్షులు నాగమ్మ, మహిళా జిల్లా అధ్యక్షులు స్వతంత్ర కుమారి,జిల్లా ప్రధాన కార్యదర్శి రేకుల కుంట రామాంజి, సీనియర్ నాయకులు గుడిసి రామాంజి, రెడ్డప్ప,యం.యస్. పి మండల కన్వీనర్ శ్రీ రాములు జి సి. వెంకటేష్, నిషార్ అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వన్న నాయకత్వాన్ని బలోపేతం చేస్తాం...

### – విశ్వేశ్వర్ రెడ్డి సమక్షంలో వైసీపీలోకి చేరిన టిడిపి ముఖ్య నాయకులు

కూడేరు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మరుట్ల రెండవ కాల నికి చెందిన టీడీపీ నాయకులు కురుబ రామన్న, గొల్ల రవి గురు వారం వైస్సార్సీపీ లోకి చేరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో వైస్సార్సీపీ ఉరవకొండ ఎమ్మెల్యే



అభ్యర్థి వై. విశ్వేశ్వరరెడ్డి పార్టీ లో చేరిన వారికి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉరవకొండ నియోజకవర్గంలో విశ్వేశ్వర్ రెడ్డి ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటాడని అధికారం ఉన్న అధికారం లేకపోయినా సేవ చేస్తుంటాడని, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు, విద్యార్థులకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు పథకాలు ఏర్పాటు చేసి ప్రజల ముంగిటికే సంక్షేమ కార్యక్రమాలు అందజేస్తున్నారని పేర్కొన్నారు. అందుచేతనే మరొకసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని, ఉరవకొండ నియోజకవర్గం ఎమ్మెల్యేగా వై విశ్వేశ్వర్ రెడ్డిని, అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి శంకరనారాయణ గెలుపు కోసం శాయశక్తుల కృషి చేస్తామని, ఉరవకొండ నియోజకవర్గంలో వైసీపీ జెండా ఎగురవేస్తామని వారు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కూడేరు మండల ఎంపీపీ నారాయణరెడ్డి, వైస్సార్సీపీ మండల కన్వీనర్ బైరెడ్డి రామచంద్రారెడ్డి, జే సి ఎస్ మండల కన్వీనర్ దేవేంద్ర, సింగల్ విండో ప్రెసిడెంట్ వడ్డే గంగాధర్, మరుట్ల నీలకంఠారెడ్డి, పరమేష్ రెడ్డి, నాగరాజు, జిల్లిపల్లి మంజునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## భక్తి శ్రద్ధలతో రంజాన్..

### ఈద్గా మైదానంలో ప్రత్యేక ప్రార్థనలు..

కూడేరు, మేజర్ న్యూస్ : ప్రేమ.. ఆప్యాయతకు.. ప్రతీకగా నిలిచే రంజాన్ పర్వదిన వేడుకలను మండలంలో ఘనంగా జరుపుకున్నారు. గురువారం మండల కేంద్రంలోని ఈద్గా మైదానంలో మత పెద్దల సమక్షంలో ఈద్ నమాజ్ చేశారు. అనంతరం మత పెద్దలు తమ సందేశాన్ని వినిపించారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకొని శు భాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా కూడేరు మండల కో ఆప్షన్ నెంబర్ సర్దార్ వలి మాట్లాడుతూ.. రంజాన్ పండుగ ఆధ్యాత్మికతను పెంపొందిస్తుందని చెప్పారు. అల్లా అనుగ్రహం కోసం 30 రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు ఉండడం గొప్ప విషయమన్నారు. ఇస్లాం అంటే మత సామరస్యానికి ప్రతీక అని ప్రతీ ఒక్కరుప్రవక్త



అడుగుజాడల్లో నడవాలని, ఆ అల్లా చల్లని దీవెనలతో ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిం చారు. కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు బషీర్, రఫీ, ఇమామ్, షేక్షావలి, తదితరులు పాల్గొన్నారు.

## దండు శ్రీనివాసులను కలసిన ముస్లిం యువత

శింగనమల మేజర్ న్యూస్ : శింగనమల ముస్లింలు పవిత్రంగా అల్లా స్మరణతో, భక్తి పారవశ్యంలో నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేసి, నెలవంక రాకతో పండుగ వాతావరణంలో ప్రత్యేక ప్రార్థనలతో ముస్లింలు జరుపుకునే రంజాన్ పండుగ. తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు కార్యాలయం లో ముస్లింలు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్భంగా దండు శ్రీనివాసులు మాట్లాడుతూ రంజాన్ పండుగ ఆధ్యాత్మికతను పెంపొందిస్తుందని చెప్పారు. అల్లా అనుగ్రహం కోసం 30 రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు ఉండడం గొప్ప విషయమన్నారు. ఇస్లాం అంటే మత సామరస్యానికి ప్రతీక అని ప్రతీ ఒక్కరు ప్రవక్త అడుగుజాడల్లో నడవాలని. ఆ అల్లా చల్లని దీవెనలతో ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.



ఈకార్యక్రమంలో ముస్లీం యువత బాబావలి, దాదు, సర్ఫరాజ్ మౌలా, అమీనాబీగారి మహ్మద్, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆదినారాయణ, బిసి సెల్ పార్లమెంటు అధికార ప్రతినిధి బండి పరుశురాం బిసి సెల్ శింగనమలనియోజకవర్గ అధ్యక్షులు బెస్త నారాయణస్వామి, శింగనమల మండల తెలుగు యువత అధ్యక్షులు కాయల సురేష్ యాదవ్, మల్లిఖార్జున, దాసరి వెంకటరమణ, రంగస్వామి, దండు ప్రకాష్, నాయీ బ్రాహ్మణ సాధికారత కమిటీ సభ్యులు వెంకటప్ప,తదితరులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆల్ ఇండియా ప్రజాసేన హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నగరంలో జిల్లా పరిషత్ లో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి గురువారం పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పిం చారు. పేద ప్రజల కోసం పాటుపడిన వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని నాయకులు కొనియాడారు. పేద విద్యార్థుల కోసం పూణేలో 1848 లో పాఠశాలలు కట్టించి మహిళలు కూడా చదువు కోవాలని ఉద్యమించిన మహనీయుడు పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ప్రజాసేన హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మన్నేపాకుల మాధవ్, జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి అంజి, నగర ప్రధాన కార్యదర్శి జగదీష్, నాయుడు నగర గౌరవ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి



, కన్వీనర్ గోవిందు, రాప్తాడు ఇంచార్జ్ నల్లప్ప, ఫైట్ ఫర్ కాన్సర్ రైట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు రామ్ పుల్లయ్య, మారెప్ప, వడ్డెర్ల లక్ష్మీనారాయణ ,రంగయ్య నాయుడు, నాయుడు పాల్గొన్నారు.

### ఎన్నికల ప్రచారంలో జోరుపెంచిన

## టీడీపీ అభ్యర్థి పల్లె సింధూరరెడ్డి

**– మసకవంక పల్లెలో 25 కుటుం బాలు పార్టీలోకి చేరిక**

నల్లమాడ, మేజర్ న్యూస్ :మండలంలోని కురు మాల పంచాయతీలో పుట్టపర్తి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి నిర్వహించిన ఎన్నికల ప్రచారం హోరెత్తింది. ప్రచార కార్యక్రమంలో ఉమ్మడి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి , మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తనయుడు పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి పాల్గొనగా.. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన డప్పు వాయి ద్యాల మధ్య అపూర్వ స్వాగతం పలికి పూల వర్షం కురి పించారు. పంచాయతీలోనీ కురుమాల , మూల ప్పగారి పల్లి గ్రామాల్లో నిర్వహించిన పుట్టపర్తి నియోజకవర్గ తెలుగు దేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి, భర్త వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో తెదేపా శ్రేణులు పెద్ద ఎత్తున బాణా సంచా పేలుస్తూ పూల వర్షం కురిపిస్తూ మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి ,యువ నాయకుడు పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ జగన్ దుర్మార్గపు చర్యలతో ఏపీ ప్రజలు తీవ్రంగా నష్టపోయారని పేర్కొ న్నారు. దీనితో రాష్ట్ర అభివృద్ధి 50 ఏళ్ల వెనక్కి పోయింద న్నారు.రాష్ట్రంలో వైసీపీ నాయకుల చేసిన అరాచకాలకు ప్రజలు ఎంతో ఓపిక పట్టారనీ అన్నారు. వైసీపీ అరాచకాలకు స్వస్తి పలికే రోజు దగ్గర్లో ఉందన్నారు.

టీడీపీ , జనసేన , బీజీపీ కూటమి ఏపీ లో అధికారంలోకి రావడం ఖాయ మ న్నారు. ఈ మూడు పార్టీల కలయిక ఏపీ అభివృద్ధి కి నాంది కావాలన్నారు. ప్రశాంతంగా ఉన్న పుట్టపర్తిలో అశాంతిగా మార్చిన ఎమ్మెల్యే అని ప్రజలు గుర్తు పెట్టు కుంటారు అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే కు మళ్ళీ అవకాశం ఇవ్వవద్దని ప్రజలను కోరారు.ప్రజలు ఆలోచన చేసి నీతి ,నిజాయితీ తో పాలన చేసే మంచి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డినీ గెలిపించుకో వాలని కోరారు.టీడీపీ తీసుకొచ్చిన సూపర్ సిక్స్ పథకం పేదలకు ఒక వరం అన్నారు. ప్రజల్లో టీడీపీకి రోజు రోజుకు అనూహ్య స్పందన లభిస్తోందని అన్నారు. మే 13 న జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి టీడీపీ అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి నీ అత్యధిక మెజారిటీతో గెలిపించి చంద్రబాబు నాయుడును ముఖ్య మంత్రిగా చేసుకుం దామని అన్నారు. పల్లె కుటుంబం ఎప్పుడు నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటుందని.అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ఈ వైసీపీ నాయకుల అరాచ కాలకు ఆగడాలకు భయపడకుండా శ్రమించాలని. వచ్చే సార్వత్రిక ఎన్నికలలో ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం ప్రభుత్వా న్ని ఏర్పాటు చేసుకొని చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవ్వా ల్సిన ఆవశ్యకత ఉందన్నారు. రాష్ట్రంలో ఎటువైపు చూసిన వైసీపీ పాలనలో అనేక భూకబ్జాలు, దందాలు, అరాచకాలు, వేధింపులు, దౌర్జన్యా లు, పెంచి పోషించే జగన్ ను గద్దెదింప డమే మన అందరి లక్ష్యమని అందరూ ఈ ఎన్నికల్లో సమిష్టిగా పని చేసి వైసీపీ ప్రభుత్వాన్ని ఓడించాలని పల్లె సింధూర రెడ్డి, భర్త వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి, ప్రజలకు పిలుపు నిచ్చారు. అనంతవరం మసకవంకపల్లి గ్రామా నికి చెందిన 25 కుటుం బాలు వైసీపీని.. వీడి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి సమక్షంలో పార్టీలోకి చేరారుఈ కార్యక్రమంలో నల్ల మాడ టీడీపీ మండల కన్వీనర్ మైలే శివ శంకర్, మాజీ ఎంపీ టీసీలు, మాజీ జెడ్పి టిసిలు, మాజీ ఎంపీపీలు, యూనిట్ ఇన్చా ర్జులు, బూత్ కన్వీనర్లు, తెలుగు యువత ఐ టి డి పి, నాయకులు, కార్య కర్తలు మహిళలు , కురుమాల పంచా యతీ నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# భక్తి శ్రద్ధలతో రంజాన్

## ఈద్గాలో సామూహిక ప్రార్థనలు

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** ముస్లిం సోదరుల పవిత్ర పండుగ రమదాన్. చాంద్రమానాన్ని అనుసరించే ఇస్లామిక్ కేలండర్ తోమ్మిదవ నెల 'రంజాన్'. దీనిని ముస్లింలు అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు. దానికి ప్రధానమైన కారణం 'దివ్య ఖురాన్' ముస్లింల పవిత్ర గ్రంథం ఈ మాసంలో అవిర్భవించినదని ముస్లిం ప్రవక్తలు చెబుతుంటారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసమని అంటారు. గురువారం రోజు దేశావ్యాప్తంగా ముస్లింలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఇందులో భాగంగా పెనుకొండ మండలంలోని ఈద్ గాహ్ మైదానాలలో సామూహిక నమాజు గావించారు. అనంతరం ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మత గురువు మహమ్మద్ ప్రవక్త సందేశాన్ని వినిపించారు. శాంతి, అహింస మార్గం, దయా గుణం అలవరుచుకోవాలని, తోటి మానవులని ప్రేమించాలని, దాన, ధర్మములను ఆచరించాలని ప్రభోదించారు. తన సంపాదనలో పేదలకు కొంత పంచాలని కోరారు. అనంతరం పరస్పరం అలింగనం చేసుకొని ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో హాఫీసాబ్ లు, ముతువల్లిలు, అల్లాబకాష్, రిజ్వాన్, అక్బర్, మున్వర్ సాబ్, బాబాయ్య, ముజాఫర్, బాబు, సలీం, రజాక్, షెక్షావలి, ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు



**బుక్కరాయ సముద్రం మేజర్ న్యూస్ :** యావత్ ప్రపంచ ముస్లింలకు పరమ పవిత్ర రంజాన్ మాసపు ఉపవాసదీక్షల అనంతరం జరుపుకునే ఈదుల్ ఫితర్, (రంజాన్ పండుగ)ను గురువారం మండల పరిధిలో భక్తిశ్రద్ధలతో ముస్లింలు నిర్వహించారు. చెన్నంపల్లి,కొర్రపాడు, వెంకటాపురం,పొడరాళ్ల తదితర గ్రామాలతో పాటు మండల కేంద్రం ఈద్గా మైదానం, చెరువు కట్టపై ఉన్న మస్జిద్ ఏ ఫాతిమా, మస్జిదే బందా నవాజ్ వద్ద పెద్ద ఎత్తున ఈద్ నమాజును సామూహికంగా నిర్వచించారు. మత పెద్దలు హాజరత్ సయ్యద్ అహ్మద్ పీర్ ఖాద్రీ సాహెబ్, ప్రభుత్వ ఖాజీ హాఫీజ్ జాహిద్ హుస్సేన్ షా ఖాదిరి, ఇస్లాంపూర్ మౌలానా హాఫీజ్ జాఫర్ పండుగ విశిష్టతను తెలియజేస్తూ, పండుగ పూట నమాజ్‌కు ముందు పేదలకు ఇచ్చే దానాన్ని ఫితర్ అంటారు. అందుకే ఈ పండుగను ఈద్–ఉల్–ఫితర్(రంజాన్)అంటారని పేర్కొన్నారు. ముస్లింలు ఉపవాస కాలంలో ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా కొన్నిసార్లు తెలిసి, తెలియకుండా తప్పులు, పొరపాట్లు జరుగుతుంటాయి. వాటి పరిహారం కోసం చేసే దానమే ఫితర్.ఈ పండుగ పూట గోధుమలు, గోడంబి,కిస్మిస్ తదితర ఆహార ధాన్యాలను లేక తమ సంపాదనలో కొంత సొమ్మును జకాత్,సధ్ ఖా తదితర నగదు రూపంలో దానలు చేయాలని పేర్కొన్నారు. ఇలా చేయడం వల్ల పేదలు కూడా కొత్త బట్టలు ధరించి, మంచి ఆహార పదార్థాలను వండుకుని,పండుగ సంతోషాలను జరుపుకొనే అవకాశం ఉంటుంది. సమస్త మానవాళికి శాంతి చేకూరాలని హాజరత్ సయ్యద్ అహ్మద్ పీర్ ఖాద్రి సాహెబ్ అల్లాహ్ ని వేడుకున్నారు.అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక సీఐ జి.వెంకటేశ్వర్లు గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాఫీజ్ సయ్యద్ ముహమ్మద్ ఆరిఫ్,ఇల్లియాజ్ మౌలానా, రషీద్,సుల్తాన్, సులేమాన్,చాంద్ బాషా,సుబహాన్, మహబూబ్ డిజిటల్, షబ్బీర్,హుస్సేన్ తదితరులతో పాటు వివిధ మసీదుల కమిటీ సభ్యులు జిల్లా మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా మురడి ఆంజనేయ స్వామి రథోత్సవం

## ఆంజనేయ స్వామి నామస్మరణతో మారుమ్రోగిన మురడి గ్రామం



**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** అంగరంగ వైభవంగా మురిడి ఆంజనేయ స్వామి రథోత్సవం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని మురిడి గ్రామంలో ఆంధ్ర కర్ణాటక రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో భక్తాదులు మూలవిరాట్ శ్రీ ఆంజనేయ స్వామి రథోత్సవ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఉదయం నుండి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామికి ప్రత్యేక పూజలు హోమం తదితర భక్తి భజన కార్యక్రమాలు దేవాలయంలో నిర్వహించారు. ఆంధ్ర కర్ణాటక రాష్ట్రం నుండి వేల సంఖ్యలో భక్తాదులు పాల్గొని ఆంజనేయస్వామి నామస్మరాన్ని స్మరిస్తూ భజన భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తాదులకు ఆలయ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం తో పాటు అన్ని వసతులు ఏర్పాటు చేసినారు. మురిడి గ్రామ ప్రజలు భక్తి శ్రద్ధలతో ఉదయం నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథోత్సవ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా డి హీరేహాల్ ఎస్ఐ గురు ప్రసాద్ రెడ్డి గట్టి బంధ బస్తు నిర్వహించారు. రథోత్సవ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాల్వ శ్రీనివాసులు, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి, ఇతర పార్టీ నాయకులు స్వామి వారి రథోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## యువశేఖర్ ఇంట్లో తేనీరు స్వీకరించిన పార్థసారథి



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మాజీ ఎంపి విద్యాధరణి యువశేఖర్ ఇంట హిందూపురం పార్లమెంటు తెదేపా అభ్యర్థి బికే పార్థసారథి తేనీరు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను మాజీ ఎంపిపిలు అయిన విద్యాధరణి, యువశేఖర్‌లు పూలమాలలతో ఆయనకు స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. అనంతరం మండలంలోని రాజకీయ పరిస్థితితులపై చర్చించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత రాజకీయాల్లోకి రావాలని, వచ్చినప్పుడే ఈ రాష్ట్రం బాగుపడుతుందని, ప్రజా కంఠక పాలనను సాగిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిని తరిమివేయడానికి యువత నడుం బిగించాలని, త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి దేవ నరసింహప్ప, ప్రధాన కార్యదర్శి అశ్వర్థరెడ్డి, నీలకంఠారెడ్డి, రామాంజినేయులు, నాగరత్నమ్మ, వృషభదేవుడు, తదితరులు హాజరయ్యారు.

# స్వేచ్ఛాయుత వాతావరణం కల్పిస్తాం...

## నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోండి

- జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్
- రాప్తాడు, ఆత్మకూరు మండలాల్లోని వివిధ సమస్యాత్మక గ్రామాలు, పోలింగ్ స్టేషన్లను సందర్శించిన జిల్లా ఎస్పీ
- ప్రసన్నాయపల్లి, గొందిరెడ్డిపల్లి, తోపుదుర్తి గ్రామాలలో పర్యటించి అక్కడి తాజా పరిస్థితులపై ఆరా
- ఈ గ్రామాలలో డీఎస్పీ, సి.ఐ లతో నడుచుకుంటూ కలియ తిరిగిన జిల్లా ఎస్పీ... ప్రజలతో ముఖాముఖి



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్:** స్వేచ్ఛాయుత వాతావరణం కల్పిస్తాం... నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాప్తాడు, ఆత్మకూరు మండలాల్లోని సమస్యాత్మక గ్రామాలైన ప్రసన్నాయపల్లి, గొందిరెడ్డిపల్లి, తోపుదుర్తి గ్రామాలలో పర్యటించడంతో పాటు ఈ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడి సౌకర్యాలను పరిశీలించారు. డీఎస్పీ, సి.ఐ లతో కలసి ఈ గ్రామాలలోని పుర వీధుల గుండా ఎస్పీ నడుచుకుంటూ వెళ్లారు. అకడి తాజా పరిస్థితులపై ఆరా తీశారు. ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడి ఎన్నికల వేళ ప్రశాంతంగా ఉండాలన్నారు. ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. గొడవలు, అల్లర్లకు దూరంగా ఉండాలని సూచించారు. అవసరమైనంత సిబ్బందిని ఎన్నికల విధుల్లో ఉంచుతామని.. భయపడకుండా ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. సమస్యాత్మక గ్రామాలలో ఎలాంటి ఘటనలకు తావులేకుండా ఎన్నికలు ముగిసేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. సమస్యలు సృష్టించే వారు, పాత కేసుల్లోని నిందితులపై లోతుగా నిఘా వేయాలన్నారు. కేంద్ర సాయుధ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ చేపట్టాలని సూచించారు. జిల్లా ఎస్పీతో పాటు అనంతపురం రూరల్ డీఎస్పీ బి.వి.శివారెడ్డి, సి.ఐ లు మునిస్వామి, నరేంద్రరెడ్డి, తదితరులు వెళ్లారు.



## భక్తిశ్రద్ధలతో రంజాన్ ప్రార్థనలు

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** సోమందేపల్లి మండలంలోని బ్రాహ్మణ పల్లి, పత్తికుంట పల్లి, మాగే చెరువు తో పాటు సోమందేపల్లి లో రంజాన్ ప్రార్థనలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం మసీదుల వద్ద నుంచి ఈద్గా మైదనాలకు చేరుకొని ప్రార్థనల్లో పాల్గొన్నారు. రంజాన్ మాసం యొక్క విశిష్టత ను ఈమామ్‌లు వివరించారు. ఖుద్బా చదివి న అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. మత పెద్దలు మహమ్మద్, యూ.డీ కుళ్ళాయప్ప, అక్బర్, బాబా, అల్లాబకష్, ఫరిద్, ఫకృద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## దాతృత్వం, ధార్మిక చింతనల కలయిక రంజాన్

### - ఈద్గా వద్ద ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే అనంత



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయిక రంజాన్ పర్వదినం అని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి తెలిపారు. పవిత్ర రంజాన్ మాసం 'ఈద్ ఉల్ ఫితర్' ముగిసిన శుభవేళ గురువారం నగరంలోని ఈద్గా మైదానం వద్ద ముస్లిం సోదరులను కలిసి ఆయనతో పాటు అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి, ఎమ్మెల్యే శంకర్ నారాయణ, మేయర్ మహమ్మద్ వసీం శుభాకాంక్షలు తెలియజేశారు. ఆత్మీయ ఆలింగనం చేసుకుని అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. అల్లా దీవెనలతో సమస్త మానవాళికి సకల శుభాలు కలగాలన్నారు. పవిత్ర ఖురాన్ బోధనలు యుగ యుగాలుగా మానవాళిని ప్రభావితం చేస్తున్నాయని, రంజాన్ మాస పవిత్రతతో ప్రతి వ్యక్తి మానసిక పరివర్తన చెంది ప్రేమమూర్తిగా మారుతాడన్నారు. రంజాన్ మాసం అంతా ఆధ్యాత్మిక ఆరాధనతో అనుబంధం మరింత బలపడిరదని చెప్పారు. ఐకమత్యంతో మెలగడం, క్రమశిక్షణ కలిగి ఉండడం, పేదలకు తోడ్పడటం ఈ పండుగ మానవాళికి ఇచ్చే సందేశమన్నారు.కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ఫయాజ్, డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, జిల్లా వక్ఫ్ బోర్డు అధ్యక్షుడు కాగజ్ ఘర్ రిజ్వాన్, మైనార్టీ జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్, కో ఆప్షన్ సభ్యుడు శంశుద్దీన్, మైనార్టీ విభాగం జిల్లా కార్యదర్శి మహబూబ్ బాషా, నాయకులు ఖాదర్, జావిద్, పలువురు మైనార్టీ ముఖ్య నేతలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ మే వా రంజాన్ శుభాకాంక్షలు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఈద్–ఉల్–ఫితర్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆల్ మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వై.ఫక్రొద్దీన్ ప్రజలందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అన్ని వర్గాల వారు ఐక్యంగా ఉండాల్సిన అవసరాన్ని రంజాన్ పండుగ గుర్తు చేస్తుందని రాష్ట్రసంఘం గౌరవ అధ్యక్షులు వై. ఫక్రొద్దీన్ తెలిపారు. శాంతి మతసామరస్యాలను పెంపొందించేందుకు రంజాన్ తోడ్పడుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఈ మాసంలో ముస్లిం సోదరులు ఉపవాసాలతో ప్రార్థనలతో ప్రవక్త మహమ్మద్ బోధించిన ప్రేమ దయ సౌభ్రాతృత్వాలకు అంకితం అవుతారని తెలిపారు. మత సమావేశాన్ని కాపాడుతూ అందరూ విశ్వమానవ సౌభ్రాతృత్వంలో మెలగాలని పేర్కొన్నారు. ఆధ్యాత్మిక ఉన్నతికి రంజాన్ ఉపవాసాలు ప్రార్థనలు ఉపకరిస్తాయని అన్నారు. సమాజ అభివృద్ధిలో భాగంగా తమ సంఘం తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో పండుగను సంతోషంగా నిర్వహించేందుకు కృషి చేసిన జిల్లా ప్రభుత్వ యంత్రాంగానికి ఆల్ మే వా తరపున కృతజ్ఞతలు తెలిపారు.